
సోమవారం 3, నవంబర్ 2025

https://www.telugudesam.org



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





**మహిళా క్రికెట్ ఎదుగుదల గర్వకారణం** 2

- ఎక్స్‌లో మంత్రి నారా లోకేష్
- కుటుంబ సమేతంగా మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ వీక్షణ

# మన అమ్మాయిలు.. జగజ్జేతలు!

- వరల్డ్‌కప్ ఫైనల్లో అదరగొట్టారు
- సౌతాఫ్రికాపై 52 పరుగులతో ఘన విజయం
- షెఫాలీవర్మ, దీప్తిశర్మ ఆల్‌రౌండ్ మెరుపులు

*మహిళా క్రికెట్‌లో మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. మన అమ్మాయిలు అదరగొట్టారు. సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ వరల్డ్ కప్‌ను ముద్దాడారు. గతంలో రెండుసార్లు తుది పోరులో విఫలమైన టీమిండియా ముచ్చటగా మూడోసారి చిరకాల స్వప్నాన్ని సాకారం చేసుకుంది. ఆదివారం జరిగిన ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను ఓడించి మహిళల వన్డే వరల్డ్‌కప్ టోర్నీలో భారత్ విజేతగా నిలిచింది. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది అభిమానుల ఆశలను నిజం చేస్తూ అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో తిరుగులేని ఆధిపత్యం చూపించి సఫారీలపై టీమిండియా ఘన విజయం సాధించింది.*




# భళా.. ఇస్రో!

## సీఎంఎస్-03 విజయంపై సీఎం చంద్రబాబు అభినందనలు

అమరావతి (చైతన్య రథం): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) నిర్వహించిన 'సీఎంఎస్-03' ప్రయోగం విజయవంతంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇస్రోకు అభినందనలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "బాహుబలి ప్రయోగం విజయవంతంపై ఇస్రోకు నా అభినందనలు. భారత భూభాగంనుంచి స్వదేశీ రాకెట్ ద్వారా కక్ష్యలోకి ప్రయోగించిన శాటిలైట్లన్నింటిలో అత్యంత బరువైన కమ్యూనికేషన్ ఉపగ్రహం సీఎంఎస్-03ని ఎల్‌వీఎం3-ఎం5 రాకెట్‌తో నిర్ణీత కక్ష్యలోకి ఖచ్చితత్వంతో పంపించిన శాస్త్రవేత్తలకు ప్రశంసలు. ఈ విజయం అంతరిక్ష సాంకేతికతలో భారతదేశం యొక్క పెరుగుతున్న బలాన్ని, కమ్యూనికేషన్ రంగంలో మన శక్తిని ప్రతిబింబిస్తుంది. ఇది మన దేశానికి, శాస్త్రీయ సమాజానికి గర్వకారణంగా నిర్వచించే క్షణం" అని సీఎ చంద్రబాబు పేర్కొన్నారు.

## ఆత్మీయ నేస్తానికి నివాళి

*ఎర్రంనాయుడు వర్ధంతి సందర్భంగా సీఎం ట్వీట్*



అమరావతి (చైతన్య రథం): ఆతీయ నేస్తం స్వర్గీయ కింజరాపు ఎర్రంనాయుడికి సీఎం చంద్రబాబు స్మృతినివాళి అర్పించారు. ఎర్రంనాయుడి వర్ధంతి సందర్భంగా ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డడిగా, ఉన్నత విలువలకు ప్రతిరూపంగా, రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా.. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా జాతీయ రాజకీయాల్లో సైతం తనదైన ముద్ర వేసిన తెలుగుతేజం, నా ఆత్మీయ నేస్తం స్వర్గీయ కింజరాపు ఎర్రంనాయుడు వర్ధంతి సందర్భంగా ఆ ప్రజానేత స్మృతికి నివాళులర్పిస్తున్నా" అని పేర్కొన్నారు.

## రాజకీయాల్లో ఎర్రన్నది ప్రత్యేకస్థానం

**- మంత్రి లోకేష్ నివాళి**

అమరావతి (చైతన్యరథం): కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు వర్ధంతి సందర్భంగా విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఘన నివాళులు అర్పించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం చివరి శ్వాస వరకు కృషిచేసిన వ్యక్తి ఎర్రన్నాయుడు అని కొనియాడారు. రాజకీయాలలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఎర్రన్నాయుడు వర్ధంతి సందర్భంగా దేశానికి, రాష్ట్రానికి ఆయన అందించిన సేవలను మరోసారి స్మరించుకుందామన్నారు.

## ఇది నా అదృష్టం..! 2

**- క్రికెట్ దిగ్గజం సచిన్‌తో భేటీపై మంత్రి లోకేష్**

2 **ఐసీసీ చైర్మన్ అమిత్ షాతో మంత్రి లోకేష్ మర్యాదపూర్వక భేటీ**

# లండన్‌లో చంద్రబాబు దంపతులు



- అపూర్వ స్వాగతం పలికిన తెలుగు ప్రజలు
- ఐఓడీనుంచి ప్రతిష్టాత్మక అవార్డులు అందుకోనున్న భువనేశ్వరి
- నేడు వివిధ సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీలు

అమరావతి (చైతన్య రథం): వ్యక్తిగత పర్యటన నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు... సతీమణి భువనేశ్వరితో కలిసి ఆదివారం లండన్ చేరుకున్నారు. విమానాశ్రయంలో లండన్ తెలుగు కుటుంబాలు సీఎం చంద్రబాబు దంపతులకు ఘన స్వాగతం పలికాయి. తమకు స్వాగతం పలకడానికి వచ్చిన వారిని చంద్రబాబు దంపతులు ఆత్మీయంగా పలకరించారు. ఈనెల 4న ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ, హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ నారా భువనేశ్వరికి ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ రెండు అవార్డులు అందించనుంది. డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డు, హెరిటేజ్ ఫుడ్స్‌కు ఎక్స్ లెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్సు విభాగంలో లభించిన గోల్డెన్ పీకాక్ అవార్డును భువనేశ్వరి ఒకే వేదికపై స్వీకరించనున్నారు. విశిష్ట వ్యక్తిగా పేర్కొంటూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ నారా భువనేశ్వరిని డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డు 2025కు ఎంపిక చేసింది. ప్రజాసేవ, సామాజిక ప్రభావం అంశాల్లో కీలకంగా పని చేసినందుకుగానూ ఈ ఫెలోషిప్ అవార్డును సంస్థ ఆమెకు అందించనుంది. ఎక్స్ లెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్సులో హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ హోదాలోనూ భువనేశ్వరి గోల్డెన్ పీకాక్ అవార్డు అందుకోనున్నారు. ఎఫ్ఎంసీజీ విభాగంలో హెరిటేజ్ ఫుడ్స్‌కు జాతీయస్థాయిలో ఎక్స్ లెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్సు విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డుకు ఐఓడీ ఎంపిక చేసింది.

### పారిశ్రామిక వేత్తలతో సీఎం భేటీలు

సీఎం చంద్రబాబు లండన్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనున్నారు. విశాఖలో 14, 15 తేదీల్లో జరుగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు అక్కడి పారిశ్రామికవేత్తలను ఆహ్వానించనున్నారు. దీనికి సంబంధించి సోమవారం వివిధ పరిశ్రమలు, సంస్థలకు చెందిన ప్రతినిధులను కలవనున్నారు. అక్టోపస్ ఎనర్జీ గ్రూప్ డైరెక్టర్ క్రిస్ ఫ్రిట్జ్ గెరాల్డ్, హిందూజాకు చెందిన వివిధ సంస్థల చైర్మన్లు అశోక్ హిందూజా, ప్రకాష్ హిందూజా, షోమ్ హిందూజాలతో సీఎం భేటీ కానున్నారు. ఇక రోల్స్ రాయిస్ గ్రూప్ చీఫ్ ట్రాన్సఫర్మేషన్ ఆఫీసర్ నిక్కీ-గ్రాడీ స్మిత్, శ్రామ్ అండ్ మ్రామ్ సంస్థ చైర్మన్ శైలేష్ హీరానందాని, శ్యామ్ కో హోల్డింగ్స్ చైర్మన్ సంపత్‌కుమార్, ఆ సంస్థ సీఈఓ, డైరెక్టర్లు వైద్యనాథన్, అశ్వినీ సంపత్‌కుమార్‌లతోపాటు కొసరాజు గిరిబాబువంటి వారితో సీఎం వరుస సమావేశాల్లో పాల్గొనున్నారు. మరోవైపు వివిధ సంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు ముగిసిన తర్వాత వివిధ పారిశ్రామికవేత్తలతో సీఐఐ నేతృత్వంలో జరగనున్న రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో బ్రిటిష్ హెల్త్ టెక్ ఇండస్ట్రీ, ఏఐ పాలసీ ల్యాబ్, అరూప్, ఏథెనియన్ టెక్, ఫిడో టెక్, పీజీ పేపర్ కంపెనీ, నేషనల్ గ్రాఫెనీ ఇన్సిటిట్యూట్, వార్విక్ మాన్యుఫాక్చరింగ్‌వంటి సంస్థలకు చెందిన ప్రతినిధులు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొననున్నారు. అలాగే లండన్‌లోని ఇండియన్ హైకమిషనర్ దొరైస్వామితో సీఎం చంద్రబాబు సమావేశం కానున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు, ఏయే రంగాల్లో ఏయే రకాల పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయనే అంశాన్ని దొరైస్వామితో జరపనున్న భేటీలో ముఖ్యమంత్రి వివరించనున్నారు.

## నకిలీ మద్యం కేసు.. వైసీపీ నేత జోగి రమేష్ అరెస్ట్ 5

## జోగి పాపం పండింది

**- ఆయన ప్రలోభాలతోనే నకిలీ మద్యం** 3

**- జగన్ పాలనలో వేల ప్రాణాలు తీశారు**

**- మంత్రి అనగాని సత్యప్రసాద్**

## అండగా ఉంటాం.. ఆదుకుంటాం

- కాశీబుగ్గ బాధిత కుటుంబాలకు మంత్రుల భరోసా
- ధైర్యం చెప్పిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు
- టెక్కలి నియోజకవర్గంలో మృతుల కుటుంబాలకు రూ. 15 లక్షల చొప్పున చెక్కుల అందజేత
- పలాస ఆసుపత్రిలో క్షతగాత్రులకు రూ. 3 లక్షల ఆర్థిక సాయం పంపిణీ

3

## దేశ సామర్థ్యాన్ని మరోసారి చాటారు

**- ఇస్రో శాస్త్రవేత్తకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా అభినందనలు**

## కాశీబుగ్గ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం

**- చెక్కు అందించిన దేవాదాయశాఖ మంత్రి ఆనం** 3





## సీఎం చంద్రబాబు దంపతులకు లండన్‌లో తెలుగు ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు










# మహిళా క్రికెట్ ఎదుగుదల గర్వకారణం

**- ఎక్స్‌లో మంత్రి నారా లోకేష్**

**- కుటుంబ సమేతంగా మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ వీక్షణ**

ముంబయి (చైతన్యరథం): ఐసీసీ మహిళల వన్డే ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ ప్రత్యక్షంగా వీక్షించేందుకు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ కుటుంబ సమేతంగా నవీ ముంబయి వెళ్లారు. ఈ సందర్భంగా ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ఫైనల్ పోరులో భారత జట్టును ఉత్సాహ పరిచేందుకు బ్రాహ్మణి, దేవాంశ్‌లతో కలిసి రావటం సంతోషంగా ఉంది. చరిత్ర సృష్టిస్తున్న దృశ్యాన్ని ప్రత్యక్షంగా వీక్షించడం ఎంతో ఉత్తేజభరితంగా ఉంది. మహిళల క్రికెట్ ఎదుగుదల చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది. దక్షిణాఫ్రికాతో భారత్ తొలి టైటిల్ కోసం తలపడిన డీవై పాటిల్ స్టేడియంలో వాతావరణం ఉద్రూతలూగిస్తోంది. కుటుంబంతో కలిసి గొప్ప మ్యాచ్ ప్రత్యక్షంగా వీక్షించడం ఎంతో ఆనందంగా ఉంది. తదుపరి తరం పెద్ద కలలు కనేందుకు ఈ మ్యాచ్ ప్రేరణగా నిలుస్తుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# ఇది నా అదృష్టం..!

**- క్రికెట్ దిగ్గజం సచిన్‌తో భేటీపై మంత్రి లోకేష్**





ముంబయి (చైతన్యరథం): క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌ను విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శనివారం కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళల వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ విజయాన్ని కాంక్షిస్తూ.. ప్రత్యక్షంగా వీక్షించేందుకు ముంబయి వెళ్లిన మంత్రి లోకేష్ అక్కడ సచిన్‌ను కలిశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ఇదో ఉత్తేజపూర్వక క్షణం. ఫ్యాన్ బాయ్ మూమెంట్. ఎన్నాళ్లనుండో ఎదురుచూస్తున్న సమయం. క్రికెట్ లెజెండ్‌ను స్వయంగా కలిశాను. ఆయన వినయం, చూపించే ఆప్యాయత, మంచితనం గురించి విన్నవన్నీ అక్షర సత్యాలు. వాటిని ప్రత్యక్షంగా చూడటం ఒక అదృష్టం. తరతరాల క్రికెటర్లకు ప్రేరణగా నిలిచిన సచిన్.. క్రికెట్ దేవుడు మాత్రమే కాదని, గొప్ప మానవతావాది అని మంత్రి లోకేష్ కొనియాడారు.



### ఐసీసీ చైర్మన్ అమిత్ షాతో

## మంత్రి లోకేష్ మర్యాదపూర్వక భేటీ

ముంబయి (చైతన్యరథం): ఐసీసీ చైర్మన్ జై షా, ఆయన మాతృమూర్తి సోనాల్ షాను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదివారం ముంబయిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు. నా సతీమణి బ్రాహ్మణితో కలిసి జై షా, ఆయన మాతృమూర్తి సోనాల్ షాను కలవడం ఆనందంగా ఉంది. ఆ సందర్భంగా స్నేహపూరిత వాతావరణంలో క్రికెట్, యువత భాగస్వామ్యం, దేశ క్రీడా భవిష్యత్ గురించి అర్థవంతమైన చర్చలు జరపటం ఎంతో సంతోషంగా ఉందని మంత్రి లోకేష్ తెలిపారు. ఇందుకు అమిత్ షాకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

చైతన్యరథం

# అండగా ఉంటాం.. ఆదుకుంటాం

- కాశీబుగ్గ బాధిత కుటుంబాలకు మంత్రుల భరోసా
- ప్రభుత్వం బాసటగా ఉంటుందని హామీ
- బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు
- టెక్కలి నియోజకవర్గంలో మృతుల కుటుంబాలకు రూ. 15 లక్షల చొప్పున చెక్కుల అందజేత
- పలాస ఆసుపత్రిలో క్షతగాత్రులకు రూ. 3 లక్షల ఆర్థిక సాయం పంపిణీ
- సమగ్ర విచారణకు ప్రభుత్వం సిద్ధం, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు: మంత్రి అచ్చెన్నాయుడు



శ్రీకాకుళం (చైతన్యరథం): మేమున్నాం, మీకు అండగా ఉంటాం.. అంటూ శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ తొక్కిసలాట బాధిత కుటుంబాలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. కాశీబుగ్గ వేంకటేశ్వర స్వామి ఆలయంలో రెయిలింగ్ విరిగిన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన భక్తుల కుటుంబాలను ఆదివారం మంత్రులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి బాధితుల నివాసాలకు వెళ్లిన మంత్రులు.. వారిని ఓదార్చారు. కష్ట సమయంలో ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తిస్తుందని, ప్రతి కుటుంబానికి తోడుగా నిలబడతామని ధైర్యం చెప్పారు.

**తక్షణ సహాయం**

మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 15 లక్షల చెక్కులను మంత్రులు స్వయంగా అందజేశారు. టెక్కలి నియోజకవర్గానికి చెందిన ముగ్గురు బాధిత కుటుంబాలకు చెక్కులు అందించారు. పలాస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు రూ. 3 లక్షలు చొప్పున ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు.

అనూహ్య రద్దీ, ఏర్పాట్లలో ఆలయ నిర్వాహకుల లోపం కారణంగా ప్రమాదం సంభవించినట్లు అధికారులు వివరించారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రైవేటు ఆలయం కావడంతో నిర్లక్ష్యం చోటుచేసుకుని ఉండొచ్చని, అయినప్పటికీ ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుని సమగ్ర విచారణ చేపడుతుందని స్పష్టం చేశారు. ఈ దుర్ఘటనను రాజకీయాలకు అన్వయించడం సరికాదు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు. బాధితుల్లో ఎక్కువ మంది మహిళలు ఉండటం ఎంతో బాధాకరం. ఆ కుటుంబాల వేదన మాటల్లో చెప్పలేనిది. కానీ ప్రభుత్వం వారి వెన్నంటే ఉంటుంది. ఆ కుటుంబాలకు అవసరమైన మేరకు అన్ని విధాలా సాయపడతామని మంత్రులు హామీ ఇచ్చారు.

# దేశ సామర్థ్యాన్ని మరోసారి చాటారు

**- ఇస్రో శాస్త్రవేత్తకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా అభినందనలు**



అమరావతి (చైతన్యరథం): శ్రీహరికోటలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన సీఎంఎస్-3 ఉపగ్రహ ప్రయోగం విజయవంతం కావటంపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అభినందనలు తెలియజేశారు. ఎల్‌వీఎం 3- ఎం5 రాకెట్ ద్వారా సీఎంఎస్-03 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపుదిద్దుకున్న సీఎంఎస్-3 ఉపగ్రహం.. అంతరిక్ష రంగంలో దేశం సాధించిన మరో చారిత్రాత్మక మైలురాయిగా నిదర్శనమన్నారు. 4,410 కిలోల బరువుతో ఇప్పటివరకు ఇస్రో ప్రవేశపెట్టిన ఉపగ్రహాల్లో ఇది అతిపెద్దదిగా నిలిచిందని, ఈ ఉపగ్రహం ద్వారా వచ్చే పదేళ్లపాటు దేశవ్యాప్తంగా అధునాతన ఇంటర్నెట్ సేవలు అందుతామన్నారు. ఈ విజయం భారత శాస్త్రవేత్తల ప్రతిభ, కృషి, నిబద్ధతకు ప్రతీక అన్నారు. ప్రపంచానికి భారత్ సామర్థ్యాన్ని మరోసారి చాటిచెప్పిన ఘనత ఇస్రో బృందానిదే అని ప్రశంసించారు. దేశాన్ని సాంకేతిక రంగంలో నూతన శిఖరాలకు తీసుకెళ్తున్న ఇస్రో శాస్త్రవేత్తలందరికీ పార్టీ తరపున అభినందనలు తెలిపారు. ఇలాంటి విజయాలు యువతలో శాస్త్ర సాంకేతిక రంగంపై ఆసక్తిని మరింత పెంపొందిస్తాయని, 'ఆత్మనిర్భర్ భారత్' దిశగా ఇది మరో పెద్ద ముందడుగు అని పల్లా పేర్కొన్నారు.

## కాశీబుగ్గ బాధిత కుటుంబాలకు

# ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం

- చెక్కు అందించిన దేవాదాయశాఖ మంత్రి ఆనం
- దుర్ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్న మంత్రి
- ప్రైవేటు ఆలయాలకూ భద్రతా మార్గదర్శకాలు రూపొందిస్తామని వెల్లడి

శ్రీకాకుళం (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాటలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 15 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు మృతురాలు మందసకు చెందిన బోర బృందావతి కుమారుడు బోర చిన్న రావుకు రూ.15 లక్షల చెక్కును ఆదివారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలిసి మంత్రి ఆనం అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి ఆవేదనను స్వయంగా విని ధైర్యం చెప్పారు.



**సమగ్ర విచారణ**

కాశీబుగ్గలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల మధ్య జరిగిన తొక్కిసలాట ఘటన ప్రాంతాన్ని మంత్రి ఆనం పరిశీలించారు. ఘటన జరిగిన తీరు, భక్తుల రద్దీ వివరాలు, భద్రతా ఏర్పాట్లపై అధికారుల నుంచి సమగ్ర సమాచారం సేకరించారు. ఈ ఆలయం పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉందని, దేవాదాయ శాఖ పరిధిలోకి రాదని మరోమారు స్పష్టం చేశారు. ఏదేమైనా భక్తుల ప్రాణనష్టం జరగడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుగుతోందని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటామని మంత్రి ఆనం స్పష్టం చేశారు. దేవాదాయ శాఖ తరపున కూడా ఆలయాల భద్రత, నియంత్రణ వ్యవస్థపై తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రైవేటు ఆలయాలకూ భద్రతా మార్గదర్శకాలు రూపొందించాలనే దిశగా ఆలోచిస్తున్నామన్నారు. పెద్ద ఎత్తున భక్తులను సమీకరిస్తున్నప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడం తప్పనిసరి అని ఆలయ నిర్వాహకులకు మంత్రి ఆనం సూచించారు. ప్రజలు వాస్తవాలను తెలుసుకోవాలని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని మంత్రి ఆనం విజ్ఞప్తి చేశారు. మంత్రి ఆనం తో పాటు ఎమ్మెల్యే గౌతు శిరీష, దేవాదాయ శాఖ కమిషనర్ కే రామచంద్ర మోహన్, ఉన్నతాధికారులు, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# జోగి పాపం పండింది

**ఆయన ప్రలోభాలతోనే నకిలీ మద్యం**
**జగన్ పాలనలో వేల ప్రాణాలు తీశారు**
**రెవన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్**

అమరావతి (చైతన్యరథం): వైసీపీ నేత జోగి రమేష్ పాపం పండిందని రెవన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. విష పూరిత నకిలీ మద్యంతో జగన్ పాలనలో వేలాది మంది ప్రాణాలు పోయి.. వారి భార్యల మాంగల్యాలు మంటగలిశాయి. లక్షలాది మంది ఆరోగ్యాలు గుల్ల అయ్యాయి. జగన్ 'జే' బ్రాండ్ మద్యం ప్రభుత్వ షాపుల్లో అమ్మారు. జోగి రమేష్ నకిలీ మద్యం తయారు చేయించి బెల్టు షాపులు, ప్రభుత్వ షాపుల్లో అమ్మించాడు. అగ్రిగోల్డ్ భూములు కబ్జా చేశారు. నకిలీ మద్యం సూత్రధారి జోగి రమేష్.. పాత్రధారి అద్దేపల్లి జనార్ధన్‌రావు ముఠా. ఆయన ఆఫ్రికాకు జంప్ అయ్యే ముందు జోగి రమేష్ ఇంటికి ఎందుకు వెళ్లాడు? జోగి రమేష్ ఇంటికి అద్దేపల్లి వెళ్లినట్టు సీసీ టీవీ పుటేజ్ రుజువు నిజనిర్ధారణకు బలమైన ఆధారం కాదా? న్యాయస్థానాల్లో సీసీ టీవీ పుటేజ్‌కు విలువ ఉంటుంది గాని జోగి రమేష్ ప్రమాణా లు, ఒట్టుకు, సవాళ్లకు విలువ ఉండదనేది జగమెరిగిన సత్యం. మాజీ మంత్రికి ఈ కనీస జ్ఞానం కూడా లేదా? లేక ప్రజల్ని వెర్రివాళ్లు అని జగన్ ముఠా భావిస్తోందా? జోగి రమేష్ ప్రలోభా లతోనే 2022 నుంచి నకిలీ మద్యం తయారీని ప్రారంభించానని అద్దేపల్లి వాంగ్మూలం ఇచ్చింది నిజం కాదా? అతనికి రూ.3 కోట్లు ఆశ పెట్టింది నిజం కాదా? బాల్యం నుంచి ఇద్దరు స్నేహితులనేది నిజం కాదా? ఇలాంటి నిజాలు ఎన్నో ఉన్నా ఇతన్ని జగన్ ఎందు కు పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదు. తోడు దొంగలు కాబట్టే కదా? జయచంద్రారెడ్డిని తెలుగుదేశం నుంచి సస్పెండ్ చేసి చంద్రబాబు ప్రభుత్వం కేసు నమోదు చేసింది. టీడీపీ నకిలీ మద్యానికి ఆస్కారం ఇవ్వదు. అందుకే సస్పెండ్ చేసి తన నిజా యితీని రుజువు చేసుకుంది. జోగి రమేష్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేయకపోగా ఎదురుదాడి ఎందుకు చేస్తున్నారు? నేరస్తులపై చర్య తీసుకోవడం కక్ష సాధింపు ఎలా అవుతుంది? కక్ష సాధింపు అని జగన్ ముఠా చేసే కాకి గోలను నమ్మే అమాయకులు కాదు రాష్ట్ర ప్రజలు. నేరస్థులకు కులాలు ఉండవు. వీరు కుల ద్రోహులు కూడా అవుతారు. వేలాది పేదల ప్రాణాలు తీసిన నకిలీ మద్యం దారులను అరెస్టు చేసిన సిట్ అధికారులను ప్రజలు అభినంది స్తున్నారని పేర్కొన్నారు.



# చేతివృత్తులకు 'ఆధునిక' భరోసా

అమరావతి(చైతన్యరథం): మారుతున్న క్లాలానికి అనుగు ణంగా కుల, చేతివృత్తులకు ఆధునిక హంగులు సమకూర్చుతూ చేతివృత్తుదారులకు గౌరవప్రదమైన జీవనంతో కూడిన ఆర్థిక భరో సా కల్పించే దిశగా సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రతి కుటుంబం నుంచి ఒకరిని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దాలనే లక్ష్యంలో భాగంగా ఆదరణ 3.0తో పాటు స్వయం ఉపాధి పథకాల కింద కుల, చేతివృత్తిదారులకు అత్యాధునిక పరికరాలు అందించాలని యోచిస్తోంది. దీర్ఘకాలిక ఉపాధి అందించాలనే సంకల్పంతో ప్రణాళికలు రూపొందిస్తోంది. దీనిలో భాగంగా బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వివిధ కులాల కార్పొరేషన్ చైర్మన్లతో సోమవారం నుంచి మూడ్రోజుల పాటు ఆత్మీయ సమావేశాలకు శ్రీకారం చుట్టింది. ఈ సమావేశాల్లో ఆయా చేతివృత్తిదారులకు ఎటువంటి ఆధునిక పరికరాలు అం దించాలనే విషయమై ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, కుల సంఘాల ప్రతినిధులతో బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత భేటీ కానున్నారు. సోమ, మంగళ, బుధవారాల్లో విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్‌లో ఆత్మీయ సమావేశాలు నిర్వహించనున్నారు. ఇప్పటికే ఈ సమావేశాలకు సంబంధించిన సమాచారాన్ని ఆయా కార్పొరేషన్ల పాలకమండళ్ల సభ్యులకు, కుల సంఘ పెద్దలకు సమాచారమందించారు. రాష్ట్రంలో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వివిధ కులాలకు చెందిన 57 కార్పొరేషన్లు ఉన్నాయి. వాటిలో 34 కార్పొరేషన్లకు పాలక మండళ్లను కూటమి ప్రభుత్వం నియమించింది. త్వరలో మిగిలిన పాలక మండళ్లను సైతం నియమించే ప్రక్రియ ఇప్పటికే చేపట్టింది.



- నేటి నుంచి బీసీ కార్పొరేషన్ల చైర్మన్లతో సమావేశాలు
- మంత్రి సవిత ఆధ్వర్యంలో మూడ్రోజుల పాటు నిర్వహణ
- కుల, చేతివృత్తులకు గౌరవ ప్రదమైన జీవనమే లక్ష్యం
- ఆధునిక పరికరాలతో వారికి ఊతమిచ్చేలా ప్రణాళికలు
- జనాభా దామాషా ప్రకారం నిధుల కేటాయింపుపైనా చర్చ
- చైర్మన్లు, డైరెక్టర్ల విధులు, బాధ్యతల రూపకల్పనపై నిర్ణయం

**అత్యాధునిక పరికరాలతో శాశ్వత ఉపాధి**

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి సీఎం చంద్రబాబు బీసీలకు పెద్దపీట వేస్తూ వస్తున్నారు. బీసీ కార్పొ రేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాల కోసం సబ్సిడీ రుణాలు అందజేయడంతో పాటు ఆదరణ పథకాన్ని కూడా అమలు చేశారు. చేతివృత్తిదారులకు, కులవృత్తిదారులకు అవసరమైన పరికరాలను అందజేశారు. 2019 ఎన్నికల తరవాత వచ్చిన జగన్ ప్రభుత్వం సబ్సిడీ రుణాలు, ఆదరణ పథకాన్ని నిలిపే సింది. అదే సమయంలో వచ్చిన కొవిడ్ కూడా కులవృత్తులు, చేతివృత్తులపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో వివిధ ఆయా వృత్తులపై ఆధారపడిన బీసీల జీవనం నరకప్రాయంగా మారింది. రోజులు గడవడమే భారంగా మారింది. ఈ సమ యంలో నాలుగో పర్యాయం అధికారంలోకి వచ్చిన సీఎం చంద్రబాబు బీసీలకు గౌరవ ప్రదమైన జీవనంతో పాటు శాశ్వత ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయసాగారు. తూతూ మంత్రంగా పరికరాలు అందజేసి చేతులు దులుపుకోకూడదని నిర్ణయించారు. ఆధునిక పోటీ ప్రపంచంలో కుల, చేతివృత్తు దారులు నిలదొక్కుకునేలా అత్యాధునిక పరికరాలు అందజేయా లని ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా సబ్సిడీ రుణాలు అందజేయడంతో పాటు ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుడుతున్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే ఏవిధమైన పరికరాలు కావాలో క్షేత్రస్థాయిలో నేరుగా లబ్ధిదారుల నుంచే వివరాలు సేకరించారు. విజయవాడలో నిర్వహించే ఆత్మీయ సమావేశంలో కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, కుల సంఘాల పెద్దల నుంచి కూడా అభిప్రాయాలు తెలుసుకోనున్నారు. ఆయా కార్పొరేషన్లకు జనాభా దామాషా ప్రకారం ఎంతమేర నిధులు కేటాయింపుపైనా ఈ సమావేశంలో చర్చించనున్నారు. చైర్మన్ల బాధ్యతలు, విధులు వంటి విధానాల రూపకల్పనపైనా నిర్ణయం తీసుకోనున్నారు.

**మొదటిరోజు 10 కార్పొరేషన్ చైర్మన్లతో సమావేశం**

సోమవారం మూడ్రోజుల పాటు విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్‌లో ఆత్మీయ సమావేశాలు నిర్వహించనున్నారు. మొదటి రోజు ఆత్మీయ సమావేశానికి 10 కార్పొరేషన్ చైర్మన్లను, డైరెక్టర్లను, ఆయా కుల సంఘాల పెద్దలను బీసీ సంక్షేమశాఖ అధికారులు ఆహ్వానించారు. శెట్టి బలిజ, కళింగ, కురుబ/ కురుమ, పద్మశాలి, నగరాలు, గవర, వన్యకులక్షేత్ర, కుమ్మరి శాలివాహన, గౌడ, రజక కార్పొరేషన్లకు చెందిన పాలక మం డళ్లతో మంత్రి సవిత భేటీ కానున్నారు. రెండో రోజు మంగళ వారం నాయీబ్రాహ్మణ, అగ్నికులక్షత్రియ, వడ్డెర, కొప్పుల వెల మ, వాల్మీకి/బోయ, తూర్పు కాపు/గాజుల కాపు, యాదవ కార్పొ రేషన్ పాలక మండళ్లతో మంత్రి సవిత ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. మూడో రోజైన బుధవారం 17 పాలక మండళ్లతో మంత్రి సవిత భేటీ కానున్నారు. అరెకాటికా, ముదలియార్, కృష్ణ బలిజ/పూసల, కురాకుల/పొందార, కుంచి టి వక్కలిగ, వీరశైవ లింగాయిత్, దాసరి, బొందలి, నాగవం శం, పలా-ఏకారి, జంగం, వడ్డేలు, బెస్తా, సగర/ఉప్పర, నూర్ భాషా/దూదేకుల, మస్త్యకర, విశ్వ బ్రాహ్మిణ్ కార్పొరషన్లకు చెం దిన చైర్మన్లు, డైరెక్టర్లు, కుల పెద్దలు పాల్గొననున్నారు.

**బీసీల గౌరవప్రదమైన జీవనమే లక్ష్యం: సవిత**

టీడీపీ ఆవిర్భావం నుంచి బడుగు, బలహీన వర్గాల అభ్యు న్నతే లక్ష్యంగా పనిచేస్తుందని మంత్రి సవిత తెలిపారు. అధి కారంలోకి వచ్చిన ప్రతిసారీ బీసీలకు మేలు చేసే పథకాలనే టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తూ వస్తోంది. ముఖ్యంగా సీఎం చంద్రబాబు బీసీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక గుర్తింపు లభించేలా కృషి చేస్తున్నారు. స్వయం ఉపాధి రుణాలు, ఆదరణ పథకాలతో కుల, చేతివృత్తులకు అండగా నిలిచారు. మారుతు న్న కాలానుగుణంగా కుల, చేతివృత్తులకు సాంకేతిక అందిం చేలా అత్యాధునిక పరికరాలను అందజేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. త్వరలో ఏర్పాటు చేయబోయే స్వయం ఉపాధి యూనిట్లు, ఆదరణ 3.0 పథకంలో శాశ్వత ఉపాధి అందజేసేలా ప్రణాళి కలు రూపొందించారు. ఇప్పటికే లబ్ధిదారుల నుంచి ఏ ఆధునిక పరికరాలు కావాలో ఇప్పటికే అభిప్రాయాలు సేకరించాం. ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్ల అభిప్రాయాలు తెలుసు కోడానికి మూడ్రోజుల పాటు ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తు న్నాం. కార్పొరేషన్లకు నిధులు, విధులు కేటాయింపుపైనా నిర్ణయాలు తీసుకోనున్నాం. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కుల, చేతివృత్తిదారులకు గౌరవప్రదమైన జీవనంతో పాటు ఆర్థిక భరోసా కలించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

# వైసీపీ నేతల మాయమాటలు నమ్మి మోసపోవద్దు

- ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేస్తున్నా..
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు
- మత్స్యకార కుటుంబాలకు నిత్యావసర సరుకులు



పాలకొల్లు (చైతన్యరథం): నియోజకవర్గంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు అభివృద్ధి, సంక్షేమాన్ని అందించాలనే ఉద్దేశంతో రోజుకు 18 గంటలు పాటు నిస్వార్థంగా పనిచేస్తున్నానని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. యలమంచిలి మండలం లక్ష్మీపా లెం, గంగడపాలెం గ్రామాల్లో తుఫాన్ సాయంగా మత్స్యకార కుటుంబాలకు 50 కిలోల బియ్యం, ఐదు రకాల నిత్యావసర సరుకులను కూటమి నాయకులతో కలిసి ఆయన అందజేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం అందిస్తూ అండగా ఉంటుందని అటువంటి మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారం లోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసి 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లాడని అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టించుకోలేద న్నారు. గత ఐదేళ్లు ప్రజలను పట్టించుకోలేని వైసీపీ నాయకులు మళ్లీ కల్లబొల్లి మాయమాటలతో మీ వద్దకు వస్తే ఏం చేశారంటూ నిలదీయాల ని, అసలు వాళ్లకు తిరిగే హక్కు లేదన్నారు. మంచి పనులు చేసే ప్రభుత్వాన్ని, నాయకులను ప్రోత్సహించాలని.. ఏ ఎన్నికల జరిగి నా కూటమి బలపరిచిన వారికి ఏకగ్రీవంగా మద్ద తు ఇవ్వాలని కోరారు. అగ్నికుల క్షత్రియులు నివసించే ప్రాంతాల్లో అభివృద్ధి సంక్షేమానికి గత టీడీపీ ప్రభుత్వంలోనూ, నేడు కూటమి ప్రభుత్వంలోనూ అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. ముఖ్య మంత్రి చంద్రబాబు తుఫాన్ సాయం అడగకపోయినా తుఫాన్ తీరం దాటిన మరుసటి రోజు నుంచే సాయం అందిస్తు న్నారన్నా రు. గత వైసీపీ పాలనలో ప్రకృతి విపత్తులు వస్తే సాయం మాట అటు ఉంచి కనీసం పలకరించే నాథుడే లేరన్నారు. నాడు జగన్ గాలిలో పర్యటించి ఇచ్చిన హామీలు గాలిలోనే కలిసిపో యాయ న్నారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో గత ప్రభుత్వం రూ.10 వేలు ఇస్తే, నేడు రూ.20 వేలుకు పెంచి ఇచ్చామన్నారు. చంద్రబాబు తుఫాను పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించడం వల్లే ప్రాణనష్టం జరగలేదన్నారు. ఆస్తి నష్టం కూడా తగ్గిందన్నారు. ఆయా గ్రామాల్లో గత టీడీపీ ప్రభుత్వంలోనూ, నేడు కూటమి ప్రభుత్వంలో అగ్నికుల క్షత్రియులైన మత్స్యకార కుటుంబాలకు జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మె ల్సీ అంగర రామ్మోహన్, మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, కూటమి నాయకులు ఉన్నమట్ల కబర్ధి, యర్రంశెట్టి పద్మారావు, ఆరిమిల్లి చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

# లండన్‌కు చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్

- రేపటి నుంచి డబ్ల్యూటీఎం గ్లోబల్ సమ్మిట్
- ఏపీని పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

అమరావతి/లండన్(చైతన్యరథం): నవంబరు 4 నుంచి 6 వర కు జరుగనున్న వరల్డ్ ట్రావెల్ మార్కెట్ -2025 గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొనేందుకు ఆదివారం మంత్రి కందుల దుర్గేష్ లండన్ బయలుదేరి వెళ్లారు. లండన్‌లోని హీత్రో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌లో ఆయనకు ఎన్ఆర్ఐ జన సైనికులు జనసేన జెండాలతో స్వాగతం పలికారు. అనంతరం వరల్డ్ ట్రావెల్ మార్కెట్ ప్రదర్శన-2025కు సంబంధించిన ప్రోగ్రాం షెడ్యూల్‌ను టూరిజం కన్సల్టెం ట్లు వివరించారు. లండన్ కాలమానం ప్రకారం సాయంత్రం వరల్డ్ ట్రావెల్ మార్కెట్ ప్రదర్శన-2025 వేదికను, అక్కడ ఏర్పాటు చేసిన ఏపీ స్టాల్‌ను మంత్రి పరిశీలించి పలు సూచనలు చేయనున్నారు. రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధి, అంత ర్జాతీయ స్థాయిలో ఏపీని పర్యాటక గమ్యస్థానంగా నిలిపి ప్రత్యేక గుర్తింపు తెచ్చే దిశగా లండన్ పర్యటన పర్యటన కొనసాగనుంది. రాజమం డ్రి విమానాశ్రయం నుంచి ముంబై చేరిన ఆయన అక్కడి నుంచి నేరుగా లండన్ వెళ్లారు. డబ్ల్యూ టీఎం-2025 గ్లోబల్ సమ్మిట్‌లో పర్యాటక రంగానికి సంబంధించిన నూతన ఆవిష్కరణలు, పెట్టు బడుల అవకాశాలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలపై చర్చలు జరగనున్నాయి. ఈ వేదిక ద్వారా మంత్రి దుర్గేష్ రాష్ట్ర పర్యాటక సామర్థ్యాలను ప్రపంచానికి పరిచయం చేయనున్నారు.



# మొంథా బాధిత చేనేతలకు భరోసా

- నీటి మునిగిన నూలు, సామగ్రికి రూ.5 వేలు
- 718 మందికి రూ.35.90 లక్షల పరిహారం
- 27,982 తుఫాన్ బాధిత కుటుంబాల గుర్తింపు
- మత్స్యకారులకు చేస్తున్న విధంగానే నిత్యావసరాలు
- బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత



అమరావతి(చైతన్యరథం): మొంథా తుఫాన్‌తో నష్టపోయిన చేనేత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. నీటి మునిగి తడిచిపోయిన నూలు, రంగులు, రసాయనాలకు రూ.5 వేల చొప్పున నష్టపరిహారం అందజేస్తున్నామని బీసీ, ఈడబ్ల్యు ఎస్, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. వర్షాల కారణంగా ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికుల కుటుంబాలకు 50 కిలోల బియ్యం, లీటర్ పామాయిల్, కందిపప్పు, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, పంచదార కిలో చొప్పున నిత్యా వసరాలు అందజేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. మత్స్యకారులకు, చేనేతలకు మాత్రమే 50 కిలోల చొప్పున బియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల మొంథా తుఫాన్ రాష్ట్రంలో బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందేనన్నారు. ఈ తుఫాన్ కారణంగా రైతులతో పాటు చేనేత కార్మిక కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయన్నారు. వర్షాల అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సర్వేలో 27,982 చేనేత కుటుంబాలను తుఫాన్ బాధిత కుటుంబాలుగా అధికారులు గుర్తించినట్లు తెలిపారు. తీవ్ర వర్షాల కారణంగా నీట మునిగి మూడు మగ్గాలు దెబ్బతిన్నట్లు గుర్తించాం. 718 మందికి చెందిన నూలు, రంగులు, రసాయనాలు వంటి ఇతర వస్తువులు నీటిలో తడిచిపోయాయి. తడిచిపోయిన నూలు, ఇతర రంగులకు రూ.5 వేలు చొప్పున రూ.35.90 లక్షలు అందజేస్తున్నాం. నీటి మునిగిన మూడు మగ్గాలు స్వల్పం నష్టం చేకూరిందని, ఆ మగ్గాలకు అవసరమైన పరికరాల కొనుగోలుకు బాధితులకు రూ.10 వేలు అందజేస్తున్నాం. వాటితో పాటు నిత్యాసరాలు అందజేస్తున్నామని వివరించారు. బాపట్ల జిల్లాలో అత్యధికంగా 8,567 మంది చేనేత కుటుంబాలకు తుఫాన్ కారణంగా నష్టపోయారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 4,278 కుటుంబాలు, కృష్ణాలో 3,900 కుటుంబాలు, శ్రీకాకుళంలో 3,333 కుటుంబాలు, నెల్లూరులో 2,400 కుటుంబాలు, తిరుపతి జిల్లాలో 1700 కుటుంబాలు మొంథా బాధిత కుటుంబాలను గుర్తించినట్లు చెప్పారు. మిగిలిన జిల్లాల్లోనూ బాధిత కుటుంబాలను గుర్తించి నిత్యావసరాలు అందజేస్తున్నామని తెలిపారు.

## ఇస్రో శాస్త్రవేత్తలకు అచ్చెన్నాయుడు అభినందనలు



అమరావతి(చైతన్యరథం): సీఎంఎస్-03 ప్రయోగం విజయవంతం కావడంపై ఇస్రో శాస్త్రవేత్తలకు మంత్రి కింజరాపు అచ్చె న్నాయుడు అభినందనలు తెలిపారు. బాహుబలి రాకెట్ ఎల్‌వీఎం 3 మళ్లీ ప్రావీణ్యం చాటింది. విజ్ఞాన శాస్త్రంలో భారత్ ప్రపంచాన్ని ముందుండి నడిపిస్తోంది. ఎల్‌వీఎం 3 ఉపగ్రహ ప్రయోగంతో భారత్ కొత్త శకంలోకి దూసుకెళ్లింది. ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే శాస్త్ర శక్తి మన ఇస్రోదే. దేశ గర్వాన్ని మళ్లీ రెట్టింపు చేసిన ఎల్‌వీఎం3-వీ5 విజయ ప్రయోగం ఇంటర్‌నెట్ కమ్యూనికేషన్ సేవలకు గేమ్‌చేంజర్‌గా మారనుంది. 4,410 కిలోల భారీ ఉప గ్రహాన్ని నింగిలోకి పంపిన ఇస్రో శాస్త్రవేత్తల ప్రతిభకు సెల్యూట్. భారత్‌ను అంతరిక్ష శక్తిగా నిలుపుతున్న శాస్త్రవేత్తలు దేశ రత్నాలు. ప్రధానమంత్రి మోదీ, సీఎం చంద్రబాబు విజన్‌తో అంతరిక్ష రంగానికి అపూర్వ పురోగతి చేకూరుతోంది. ఎల్‌వీఎం3-ఎం5 రాకెట్ భారత ప్రతిభకు బ్రాండ్ అంబాసిడర్, సమాచార విప్ల వానికి నూతన అడుగు సీఎంఎస్-03 ఉపగ్రహం. సముద్ర భద్రత, జలాంతర్గాముల కమ్యూనికేషన్‌లో సీఎంఎస్-03 కీలకం. ఈ ప్రయోగం విజయవంతంతో అంతరిక్ష రంగంలో భారత్ అగ్రగామిగా మారనుందని ఆకాంక్షించారు.

## దుబాయ్ పర్యటనకు మంత్రి నారాయణ




*అమరావతి (చైతన్యరథం): పురపాలక మంత్రి పొంగూరు నారాయణ మూడురోజుల పర్యటనలో భాగంగా దుబాయ్ బయలుదేరి వెళ్లారు. విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు పెట్టుబడిదారులను ఆహ్వానించనున్నారు. పర్యటనలో భాగంగా పలు కంపెనీలు సీఈవోలతో సమావేశం కానున్నారు. మున్సిపల్ శాఖకు సంబంధించిన వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌లను పరిశీలించనున్నారు. తిరిగి ఈ నెల 5న రాత్రి అమరావతికి చేరుకోనున్నారు. మంత్రి వెంట మున్సిపల్ శాఖ అధికారులు వెళ్లారు.*

## కన్నుల పండుగగా పాండురంగ స్వామి ఉత్సవాలు




మచిలీపట్నం (చైతన్యరథం): కృష్ణా జిల్లా కేంద్రం మచిలీపట్నంలో పాండురంగ స్వామి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మంగళ వాయిద్యాలు, బాజా భజంత్రీలతో ఆదివారం పాండురంగ ఉత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో మళ్ళీ వైభవంగా వేడుకలు జరుగుతున్నాయి. బందరుకి సరికొత్త కళ తీసుకొచ్చేలా ఉత్సవాల కోసం అధికారులు విస్తృతంగా ఏర్పాట్లు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో కన్నుల పండువగా స్వామి ఉత్సవ ఊరేగింపు జరిగింది. స్వామివారి ఉత్సవ ఊరేగింపులో పాల్గొని మంత్రి రవీంద్ర ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత వైభవంగా నిర్వహించడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు.

## డ్రగ్స్ దందాలో వైసీపీ నేత కొండారెడ్డి



విశాఖపట్నం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డ్రగ్స్ వద్దు బ్రో అంటూ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమంలా ప్రచారం చేపట్టి యువతని రక్షిస్తుంటే, వైసీపీ మాత్రం, యువతని డ్రగ్స్‌కి బానిసలుగా మార్చేందుకు చేస్తున్న కుట్ర వెలుగులోకి వచ్చింది. బెంగళూరు నుంచి దురంతో ఎక్స్‌ప్రెస్ రైలులో విశాఖపట్నానికి వస్తుండగా, చరణ్ అనే వ్యక్తిని ఈగల్ టీం, సిటీ టాస్క్‌ఫోర్స్ కలిసి ఆదివారం పట్టుకున్నాయి. అతని వద్ద నుండి 36 ఎల్‌ఎస్‌డీ స్ట్రిప్స్ స్వాధీనం చేసుకున్నారు. చరణ్‌ని పోలీసులు విచారించగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ స్ట్రిప్స్‌ను వైఎస్సార్‌సీపీ స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు కొండారెడ్డి కోసం తీసుకువస్తున్నట్టు చరణ్ వెల్లడించాడు. ఈ క్రమంలోనే కొంతమంది రాజకీయ నేతలపై కూడా పోలీసులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. డ్రగ్స్ అమ్మినా, కొన్నా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు హెచ్చరించారు. ఏపీలో డ్రగ్స్ దందాని పూర్తిగా అరికడతామన్నారు. డ్రగ్స్‌పై ఎలాంటి సమాచారం తెలిసినా తమకు వెంటనే తెలియజేయాలని ఈగల్ టీం, విశాఖపట్నం టాస్క్‌ఫోర్స్ పోలీసులు సూచించారు.

నకిలీ మద్యం కేసు..

# వైసీపీ నేత జోగి రమేష్ అరెస్ట్

విజయవాడ (చైతన్యరథం): నకిలీ మద్యం తయారీ కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టయ్యారు. ఆదివారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఆయన నివాసానికి వెళ్లిన సిట్ బృందం జోగి రమేష్‌తో పాటు ఆయన అనుచరుడు ఆరేపల్లి రామును అదుపులోకి తీసుకున్నారు. రమేష్‌ను విజయవాడలోని ఎక్సైజ్ కార్యాలయానికి తరలించి విచారించారు. ఆరేపల్లి రామును విడిగా విచారించిన పోలీసులు తరువాత విడిచిపెట్టారు. అవసరమైనప్పుడు విచారణకు పిలిస్తే రావాల్సి ఉంటుందని చెప్పి పంపించారు. జోగి రమేష్‌ను సిట్, ఎక్సయిజ్ అధికారులు 12 గంటపాటు సుదీర్ఘంగా విచారించిచారు. ఆయనతో పాటు ఆయన సోదరుడు రామును విడివిడిగా, కలిసి విచారించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్దన్ రావుతో ఉన్న సంబంధాలు, ఆఫ్రికా వెళ్లే ముందు ఇంటికి వచ్చి జనార్దన్ కలిసిన విషయంపై అధికారులు ప్రశ్నించారు. జనార్దనరావు చెప్పిన వివరాల ప్రకారం పూర్తి స్థాయి ఆధారాలు, నగదు లావాదేవీలు లభించాయి. జోగి రమేష్ సోదరుడు రాము ద్వారా నకిలీ మద్యం వ్యాపారాన్ని నిర్వహించారని స్పష్టత వచ్చింది. అనంతరం జోగి రమేష్‌ను ఈ కేసులో ఏ-18 నిందితుడిగా, ఆయన సోదరుడు రామును ఏ-19గా చేర్చారు.

జోగి రమేష్ ప్రోద్బలంతోనే నకిలీ మద్యం తయారు చేసినట్లు ఈ కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న అద్దేపల్లి జనార్దన్‌రావు పోలీసులకు ఇటీవల వాంగ్మూలం ఇచ్చారు. తనకు రూ.3 కోట్లు సాయం చేస్తానని రమేష్ హామీ ఇచ్చారని, ఈ డబ్బుతో ఆఫ్రికాలో డిస్టిలరీ ఏర్పాటు చేసుకోవచ్చని ఆశపెట్టడంతోనే ఇందులోకి దిగానని జనార్దన్ రావు చెప్పాడు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన ములకలచెరువులో జయచంద్రారెడ్డి సాయం తీసుకుని నకిలీ మద్యం తయారీని మొదలు పెట్టమని సూచించారని చెప్పారు. జోగి మంత్రిగా ఉన్న సమయంలో 2023లోనే ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారీని ప్రారంభించామన్నారు. ఈ మేరకు రాతపూర్వకంగా వాంగ్మూలం కూడా ఇచ్చారు. ఈ విచారణ మొత్తాన్ని కోర్టు ఆదేశాల మేరకు వీడియో చిత్రీకరించారు.



అయితే, జోగి రమేష్ మాత్రం తనకు జనార్దన్ రావు అనే వ్యక్తి అసలు తెలియదని, నకిలీ మద్యం కేసుతోనూ తనకు ఎలాంటి సంబంధం లేదని, తనపై వచ్చిన ఆరోపణలను ఖండించారు. జనార్దన్ రావును తానెప్పుడూ కలవలేదని స్పష్టం చేశారు. కానీ జోగికి ఆయన బాగా పరిచయస్తుడనేందుకు పలు ఆధారాలు వెలుగులోకి వచ్చాయి. జనార్దన్ రావుతో జోగి రమేష్ కలిసి ఉన్న ఫొటోలు సోషల్ మీడియాలో బయటకు వచ్చాయి. ఆఫ్రికా వెళ్లే ముందు సెప్టెంబర్ 23న ఇబ్రహీంపట్నంలోని జోగి రమేష్ ఇంటికి వెళ్లినట్లు జనార్దన్ రావు చెప్పడంతో దానికి సంబంధించి సీసీ కెమెరా దృశ్యాలను సిట్ సేకరించింది.

### జోగి ఇంట్లో సోదాలు, ఫోన్లు స్వాధీనం

నకిలీ లిక్కర్ కేసుకు సంబంధించి జోగి రమేష్ ఇంట్లో సిట్, ఎక్సైజ్, పోలీస్, క్లూస్ టీంలతో కూడిన బృందాలు విస్తృతంగా సోదాలు చేశాయి. పలు హార్డ్ డిస్క్‌ల ను సిట్ బృందాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. జోగి రమేష్‌కి సంబంధించిన రెండు ఫోన్లు, ఆయన భార్య వాడిన మరో ఫోన్‌ని ఎక్సైజ్ పోలీసులు సీజ్ చేశారు. జోగి రమేష్ ఇంటి సీసీ టీవీ ఫుటేజీని కూడా స్వాధీనం చేసుకున్నారు. జోగి రమేశ్ ఇంట్లో క్లూస్ టీమ్ అధికారులు సోదాలు పూర్తి చేశారు.

### వైసీపీ హయాంలో విచ్చల విడిగా..

అధికారంలో ఉన్నప్పుడు జోగి రమేష్ విచ్చలవిడిగా వ్యవహరించారు. వైసీపీ హయాంలో యథేచ్ఛగా నకిలీ మద్యం విక్రయించారు. ఎన్ని జిల్లాల్లో వీరి వ్యాపారం సాగిందనేది విచారణలో వెల్లడి కానుంది. తాను చేసిన తప్పుడు వ్యాపారాలను కూటమి ప్రభుత్వానికి అంటించడానికి ఆయన చేసిన కుట్ర.. ఆయన పాత వ్యాపారాలు వెలుగులోకి రానున్నాయి. గతంలో అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు ఇంటిపై దాడితో పాటు అగ్రిగోల్డ్ స్థలాలను కాజేయడం వరకూ జోగి రమేష్‌పై పలు కేసులు ఉన్నాయి. కానీ ఆయనను అరెస్టు చేసే వరకూ పోలీసులు వెళ్లలేదు. ఇదే అలుసుగా చేసుకుని ఆయన తన నకిలీ మద్యం వ్యాపారాన్ని కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారానికి వాడుకున్నారు. వైసీపీ హయాంలో నకిలీ మద్యం తయారు చేయడంతో పాటు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ మకిలిని దానికి అంటగట్టేందుకు అద్దేపల్లి జనార్దన్ రావు సోదరుల్ని పావులుగా వాడి జోగి పెద్ద కుట్ర చేశారు. అయితే పోలీసులు తీగ లాగడంతో అసలు విషయం బయటపడింది. తనను బలిపశువును చేయడంతో అద్దేపల్లి జనార్ధన రావు మొత్తం విషయం బయట పెట్టారు. జోగి రమేషే అసలు కుట్రదారు అని వెల్లడించారు.

నకిలీ మద్యం కేసులో దొరికిపోవడంతో.. జోగి రమేష్ డ్రామాలు ప్రారంభించారు. వైసీపీ అనుకూల మీడియాలో కూర్చుని సవాళ్లు చేయడం ప్రారంభించారు. తర్వాత గుడిలో ప్రమాణం డ్రామా ఆడారు. నిన్నటికి నిన్న కేసును సీబీఐకి ఇవ్వాలంటూ కోర్టులో పిటిషన్ కూడా వేశారు. అవేమీ ఆయనను అరెస్టు నుంచి తప్పించలేకపోయాయి. వైసీపీ హయాంలో కల్తీ లిక్కర్ దందా చేసి, ఇప్పుడు కూటమి ప్రభుత్వానికి మసిపుయ్యడానికి కుట్రపన్ని తెగించడం జోగి రమేష్ స్వయంకృతం. అడ్డంగా సాక్ష్యాలతో దొరికిపోవడం విధి. పాత కర్మ అనుభవించేలా పాపం పండింది. ఇందులో సానుభూతి వెతుక్కుంటేనో.. కులం కార్డు చూపిస్తేనో ప్రజలు జాలి చూపించరు.

# సిక్కోలు ముద్దుబిడ్డ ఎర్రంనాయుడు చిరస్మరణీయుడు

నిమ్మాడ, (చైతన్యరథం): సిక్కోలు ముద్దుబిడ్డ, రాజకీయ దురంధరుడు మాజీ కేంద్ర మంత్రి, స్వర్గీయ కింజరాపు ఎర్రంనాయుడు 13వ వర్ధంతి సందర్భంగా విజయనగరం పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు ఎచ్చెర్ల నియోజకవర్గం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిమ్మాడ గ్రామం చేరుకొని అంతట ఎర్రన్న కుటుంబ సభ్యులు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో పాటు నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎర్రన్న ఘాట్ వద్దకు చేరుకొని పాదాల వద్ద పుష్పగుచ్చాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటూ ఘన నివాళులర్పించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ స్ఫూర్తి ప్రదాత స్వర్గీయ కింజరాపు ఎర్రం నాయుడు తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి విశిష్టమైన సేవలు అందించారన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఆయన చేసిన కృషి శాశ్వతమని, పార్టీ అధినాయకత్వం తర్వాత అంతే స్థానంలో ఉంటూ ఎదిగే కొద్దీ ఒదిగే లక్షణంతో పార్టీలో నాయకులందరిని కలుపుకుంటూ కార్యకర్తలకు భరోసాగా ఉన్నారన్నారు. టీడీపీ బలోపేతానికి ఆయన చేసిన రాజకీయ సేవలు మహోన్నతమైనవన్నారు. వ్యక్తిగతంగా తాను రాజకీయ ఆరంగ్రేటం చేసిన రోజుల్లో పెద్దాయనను ఆదర్శవంతంగా తీసుకుని అడుగులేశానన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, మెంబర్ ఆఫ్ పార్లమెంట్‌గా ఈ స్థాయిలో ఉన్నానంటే, ఆ రోజుల్లో పెద్దాయన ఎర్రన్న నేర్పిన రాజకీయ ఓనమాలు, పార్టీ పట్ల విధేయత, నిబద్ధతతో ఉండటం ఆయన ఆదర్శవంతమైన జీవితం నుంచి నేర్చుకున్న పాఠాలే అని తెలుపుతూ, ఆయనతోపాటు ఉన్న జ్ఞాపకాలను పంచుకొని, ఆయన సేవలను కొనియాడారు.

**వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన విజయనగరం పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు**



## కాశీబుగ్గ తొక్కిసలాట సంఘటన దురదృష్టకరం

**విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు**



విజయనగరం, (చైతన్యరథం): మాట్లాడుతూ కాశీబుగ్గ తొక్కిసలాట సంఘటన దురదృష్టకరమని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఘటన జరిగిన గంట వ్యవధిలోనే ఎమ్మెల్యేలు, మంత్రులు, కేంద్ర మంత్రి, ఘటన స్థలానికి చేరుకొని లోకేష్ అన్న ఆధ్వర్యంలో సహాయక చర్యలు చేపట్టారని బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఎక్స్ గ్రేషియా ప్రకటించి చిత్తశుద్ధితో బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటే. శవ రాజకీయాలు చేసే పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి అంటే టీం మాత్రం బాధ్యతాయుతంగా ఉండవలసిన సమయంలో సహాయక చర్యలు చేపట్టాల్సింది పోయి జరిగిన సంఘటనను రాజకీయాలు చేయడం దురదృష్టకరమని ఎంపీ ధ్వజమెత్తారు.

## నిర్వహణా లోపంతోనే తొక్కిసలాట

**సంఘటన బాధాకరమన్న ఎమ్మెల్యే అదితి గజపతిరాజు**




విజయనగరం, (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో తొమ్మిది మంది మరణించడం బాధాకరమని విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు అన్నారు. ఈ సందర్భంగా వారి మృతికి సంతాపం తెలిపారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడారు. ఈ ఆలయం ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తున్నది కావడం, ముందుగా పోలీస్ వారికి ఎటువంటి సమాచారం లేకపోవడం, అనుకున్న దానికంటే అత్యధికంగా భక్తులు రావడం వలన ఇటువంటి దురదృష్టకర సంఘటన చోటుచేసుకుందని అన్నారు, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా ఉండేలా క్యాబినెట్ సమావేశంలో చర్చించి విధివిధానాలు రూపొందిస్తామని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తెలిపారని అన్నారు. అదేవిధంగా మరణించిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 15 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ. 2 లక్షలు మొత్తం రూ.17 లక్షలు ఆర్థిక సాయంతో పాటు, తీవ్రంగా గాయపడిన వారికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 3 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ. 50 వేలు మొత్తం రూ.3.50 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించాయని వెల్లడించారు.

## జగన్నాథుని సన్నిధిలో ఉత్తరాంధ్ర ఎమ్మెల్యేలు

**అనంతరం నేరేడువలస మాలతమ్మ దర్శనం కూడా**



పార్వతీపురం, (చైతన్యరథం): మన్యం జిల్లా, కురుపాం మండలం, మొండెంఖల్లు గ్రామంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ జగన్నాథస్వామి అఖండ హరినామ సంకీర్తన మహోత్సవాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి, బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన, పాలకొండ శాసనసభ్యుడు నిమ్మక జయకృష్ణ పాల్గొన్నారు. ముందుగా వారికి మేళా తాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జగన్నాథ స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపి, దర్శించుకున్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలు కలగాలని కోరుకున్నారు. అనంతరం గొటివాడ పంచాయతీ, నేరేడువలస గ్రామనికి సమీపంలో ఉన్న శ్రీ మాలతమ్మ అమ్మవారిని కుడా దర్శించుకున్నారు. జరుగుతున్న ఇండియా, దక్షిణాఫ్రికా ఉమెన్స్ వరల్డ్ కప్ ఫైనల్లో ఇండియా టీమ్ గెలవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. వారి వెంట మండల కన్వీనర్ కె వి కొండయ్య, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కడ్రక మల్లేశ్వరరావు, ఏఎంసీ చైర్పర్సన్ కడ్రక కళావతి, స్టేట్ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయక్, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, మాజీ ఏఎంసీ చైర్మెన్ కోలా రంజిత్ కుమార్, రామకృష్ణ, శ్రీను, సుబ్బలక్ష్మి, కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కాశీబుగ్గ ఘటన బాధితులకు బాసటగా..

**రూ. 3 లక్షల చొప్పున చెక్కులు పంపిణీ చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే**

శ్రీకాకుళం, నవంబర్ 2 : కాశీబుగ్గ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సాయాన్ని శ్రీకాకుళం జిల్లా యంత్రాంగం తక్షణం అందజేసింది. బాధిత కుటుంబాలకు అండగా నిలవాలన్న లక్ష్యంతో, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక శాసన సభ్యుడు గౌండు శంకర్‌తో కలిసి ఆదివారం ఉదయం వారికి చెక్కులను అందజేశారు. రాగోలులోని జెమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముగ్గురు బాధితులను కలెక్టర్, ఎమ్మెల్యే స్వయంగా పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా, ప్రభుత్వం ప్రకటించిన రూ. 3 లక్షల విలువ చేసే చెక్కులను ముగ్గురు బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు.



## భారత మహిళా జట్టుకు మోదకొండమ్మ ఆశీస్సులు

**పాడేరులో శ్రీ మోదకొండమ్మ తల్లికి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పూజలు**

పాడేరు, (చైతన్యరథం): ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న మహిళల వన్డే ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌లో ఇండియా విజయం సాధించాలని పాడేరులో శ్రీ మోదకొండమ్మ తల్లికి తెలుగుదేశం పార్టీ పాడేరు ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆటలో ప్రత్యేక ప్రతిభ చూపిస్తున్న మన మహిళా క్రికెటర్లకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. భారత్‌దే విజయం అనే మాట వినబడాలని ఆ దిశగా జట్టును నడిపించే బాధ్యత అమ్మవారిదేనని ఆమె పేర్కొన్నారు.



# భారత మహిళల జట్టే విజేత

## కాకినాడ, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు పూజలు, ప్రార్థనలు

కాకినాడ, (చైతన్యరథం): ప్రపంచ మహిళల క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా భారత మహిళల క్రికెట్ జట్టు సౌత్ ఆఫ్రికా జట్టుతో ఫైనల్ మ్యాచ్ లో తలపడుచున్న సందర్భంగా భారత క్రికెట్ జట్టు గెలవాలని శంఖవరం మండలం, సీతంపేట గ్రామంలోని శ్రీ దుర్గా మీనాక్షీ అమ్మవారి ఆలయంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ మహిళా క్రికెట్ లో భారత జట్టు విజయం సాధించాలని, భారత మహిళల సత్తా ప్రపంచానికి చాటి చెప్పాలని కోరుకుంటున్నాను అని అన్నారు. అలాగే అమ్మవారి దయ భారత మహిళా క్రికెట్



జట్టుపై ఉండాలని, నియోజకవర్గ ప్రజలు అందరిపై అమ్మవారు చల్లని చూపు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి శ్రేణులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు విజయం సాధించాలని కోరుతూ కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో రేచర్ల పేట ఏసు ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



భారత మహిళా జట్టు విజయం కోసం కాకినాడలో పూజలు, ప్రార్థనలు నిర్వహించారు.

# వైసీపీ శవరాజకీయాలు మానుకోవాలి

## రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



అరకు, (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా పలాస మండలం కాశీబుగ్గలో దైవ సన్నిధిలో తొక్కిసలాట వల్ల ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ధైర్యం చెప్పవలసింది పోయి దానిని వైసీపీ పార్టీ నాయకులు రాజకీయం చేయడం దురదృష్టకారమని అరకు పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ మంత్రి రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ప్రత్యేక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కార్తీకమాసం కావడంతో భక్తులందరూ దైవ దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో వెళ్ళటం వల్ల తొక్కిసలాట జరిగిందన్నారు. ఈ సంఘటనలో భక్తులు మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి భాధిత కుటుంబాలను పరామర్శించడం ఓదార్చడం కుటుంబాలను ఆదుకొనే కార్యక్రమం చేస్తుంటే పచ్చకామార్లు ఉన్నవాడికి లోకమంత పచ్చగా కనిపించినట్టు ఏ సందర్భంలో అయినా లేక ఏ పరిస్థితిలో అయినా ఎవ్వరు మరణించిన ప్రభుత్వంపై నిందలు మోపడం తప్ప మరి ఏ పనీ వైసీపీకి లేదని వైసీపీ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చి ధైర్యం ఇవ్వాలి తప్ప శవరాజకీయాలు మానుకోవాలని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర కేంద్ర మంత్రులు నారా లోకేష్, కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రభుత్వం బాధిత కుటుంబలకు అండగా నిలుస్తుందని రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇచ్చే విధంగా ఉండాలి తప్పితే కుటిల రాజకీయాలు నుండి వైసీపీ పార్టీ నాయకులు బయిటికి రావాలని వైసీపీ పార్టీకి రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ హితవు పలికారు ఈ కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, శోభకోట సర్పంచ్ పలాసి శశి భూషణం నాయుడు,మాజీ సర్పంచ్ వంతల పూర్ణ,టీడీపీ మహిళ ప్రధాన కార్యదర్శి కిముడు మహేశ్వరీ, క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్, అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజషన్ సెక్రటరీ దన్నుయిక రమేష్ టీడీపీ యువ నాయకులు చట్టు అప్పలరాజు, సోనారి కామేష్, బుక్క రాజేంద్ర,రాజు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

## పాల్గొన్న మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు



మండపేట, (చైతన్యరథం): ఇటీవల హాస్పటళ్లలో వైద్యం చేయించుకుని ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న ముగ్గురికి రూ.7,07,100/-లు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు కాగా సదరు చెక్కులను మండపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు చేతులమీదిగా బాధిత కుటుంబాలకు అందజేశారు. కపిలేశ్వరపురం మండలం, వల్లూరు గ్రామానికి చెందిన వల్లూరి రాజేష్ కు రూ.6,10,000/-లు, రాయవరం మండలం, మాచవరం గ్రామానికి చెందిన కొవ్వూరి వెంకటరెడ్డి కి రూ.37,100/-లు, మండపేట మండలం, ఏడిద గ్రామానికి చెందిన గుణ్ణం వెంకటలక్ష్మికి రూ.60,000/-లు, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, రామచంద్రాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి, మేడపాటి రవీంద్రరెడ్డి, మేక జేజిబాబు, నల్లమిల్లి వెంకన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.



మహిళా క్రికెట్ ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ ను పెనుకొండలోని పార్టీ కార్యాలయంలో కూటమి నాయకులు కార్యకర్తలతో కలసి తిలకిస్తున్న మంత్రి సవిత

# టీడీపీ కంచుకోటగా అనంతపురం

## అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ వెల్లడి



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనంతపురం నగరంలోని 50 డివిజన్లు, 4 పంచాయతీల్లో తామే గెలుస్తామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని 41వ డివిజన్ జనశక్తి నగర్ కు చెందిన మైనార్టీ నాయకుడు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో 100 కుటుంబాలు వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వారికి కాలనీలో కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి పార్టీలో చేరినట్లు రఫీ తెలిపారు. ఎమ్మెల్యే దగ్గుపాటితో కలిసి అనంతపురం నగరాభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే మైనార్టీల విషయంలో ప్రభుత్వం చూపుతున్న చొరవ చూసి ఎంతో మంది పార్టీలోకి వస్తున్నారన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రత్యేకించి మైనార్టీల విషయంలో ఎక్కువగా ఆలోచిస్తున్నారన్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ అనంతపురం నగరానికి చెందిన నిజాం దుబాయిలో చిక్కుకుంటే.. ఎంబసీతో మాట్లాడి తిరిగి అనంతపురం రప్పించారన్నారు. అనంతపురం నగరంలో ఇప్పటికే సీఎంఆర్ఎఫ్ చెక్కులు గతంలో ఎప్పుడూ లేనివిధంగా అందించారన్నారు. అయితే ఇందులో సగానికి పైగా మైనార్టీలకే సాయం అందినట్టు చెప్పారు. కార్యకర్తల గురించి కానీ, ప్రజల గురించి కానీ ఆలోచించే పార్టీ తెలుగుదేశం మాత్రమేనన్నారు. వైసీపీ కేవలం నాయకుల పార్టీ అని, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ అన్నారు. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని విధంగా కోటి మందితో సభ్యత్వం చేశారన్నారు. కేవలం వంద రూపాయలు చెల్లిస్తే ఐదు లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా వర్తించేలా చేశారంటే.. నారా లోకేష్ కార్యకర్తల గురించి ఏ విధంగా ఆలోచిస్తున్నారో తెలుసుకోవచ్చన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని పథకాలను మళ్లీ కొనసాగిస్తున్నారన్నారు. నిరుద్యోగ యువత పడుతున్న ఇబ్బందులు చూసి పెద్ద ఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకొస్తున్నారన్నారు. ఇప్పటికే 12 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. టెక్నాలజీని కూడా తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి తగ్గుతుందన్నారు. ఇప్పుడు విశాఖకు గూగుల్ డేటా సెంటర్ ద్వారా 87వేల 500 కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తోందన్నారు. అనంతపురంలో కియా రాక వల్ల 35వేల మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఇప్పుడు సోలార్, విండ్, ఆటోమొబైల్ పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తున్నట్లు చెప్పారు. రైతుల కోసం కూడా అనేక పథకాలు తీసుకొచ్చారన్నారు. హంద్రీనీవా నీటిని జిల్లాకు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు మాత్రమే దక్కుతుందన్నారు. ఇప్పటికే లక్ష ఎకరాలకు డ్రిప్ ఇచ్చారన్నారు. అనంతపురం నగరంలో అతి పెద్ద సమస్యగా ఉన్న డంపింగ్ యార్డ్ లో చెత్త లేకుండా చేస్తున్నామన్నారు. రోడ్లు, డ్రైనేజీలు కూడా గత ఐదేళ్లలో జరగని పనులు ఈ 16 నెలల్లో చేసి చూపిస్తున్నామన్నారు. మేయర్ వసీం అమూల్ బేబిలా తన అంకుల్ ఏమి చెబితే అది మాట్లాడుతున్నారన్నారు. తన అంకుల్ 450 ఎకరాలు సంపాదించారంటే.. కాదు 86 ఎకరాలేనని చెబుతున్నారన్నారు. ఇప్పటికే సర్వే నెంబర్లతో సహా అన్ని ఆధారాలు బయటకు తీశామని త్వరలోనే వాటిని ప్రజల ముందు ఉంచుతామన్నారు. నాకు టికెట్ ఇచ్చినప్పుడు అనంతపురం స్థానాన్ని గెలిపించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు కానుకగా ఇస్తానని చెప్పానని.. చెప్పిన మాట ప్రకారం అనంతపురం స్థానాన్ని గెలిచామన్నారు. అలాగే రెండు ఎంపీ స్థానాలు, 14 అసెంబ్లీ స్థానాలు కూడా గెలుస్తామన్నామని.. అవి కూడా గెలిచి చూపించామన్నారు. వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో నగరంలోని 50 డివిజన్లు, 4 పంచాయతీల్లో కూడా గెలుస్తామని.. అనంతపురం నగరాన్ని టిడిపి కంచుకోటగా మారుస్తామన్నారు.



ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం -కుండపోత వర్షం కురిసింది. దీంతో రహదారులు జలమయం అయ్యాయి. వాహనదారులు రాకపోకలకు తీవ్ర అతరాయం ఏర్పడింది. రామిరెడ్డిపల్లి, జొన్నలగడ్డ, కొండూరు, మాగల్లు, పల్లగిరి గ్రామల్లోని పత్తి, మిర్చి, వరి పొలాల్లో నీరు వేరడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



అంబరాన్నంటిన క్రికెట్ సంబరాలు

# భారత పతాకం రెపరెపలాడాలి

## దర్శి టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆకాంక్ష



దర్శి, (చైతన్యరథం): భారత మహిళా క్రికెట్ టీం ఫైనల్ కు చేరుకున్న సందర్భంగా ఐసీసీ మహిళా క్రికెట్ వరల్డ్ కప్ ఇండియా, సౌత్ ఆఫ్రికా ఫైనల్ మ్యాచ్ సందర్భంగా మహిళలలో క్రీడా స్ఫూర్తి ని పెంచేందుకు దర్శి టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో దర్శి పట్టణం, గడియార స్థంభం సెంటర్ నందు లైవ్ టెలికాస్ట్ ను దర్శి నగర ప్రజలు వీక్షించేందుకు అనువుగా ఆదివారం మధ్యాహ్నం 3:00 గంటల నుంచి దర్శి పట్టణం, గడియార స్థంభం సెంటర్ నందు బిగ్ డిజిటల్ %ాజణ% స్క్రీన్ ఏర్పాటు చేయటం జరిగినది. ఈ లైవ్ మ్యాచ్ ని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గారు దర్శి పట్టణం లోని ప్రజానీకం తో కలిసి వీక్షించారు. ఈసందర్బంగా డాఎఎ గొట్టిపాటి లక్ష్మీ గారు మాట్లాడారు. ప్రపంచకప్ ఫైనల్స్ కి భారత్ నారీశక్తి. విజయానికి ఒక్క అడుగు దూరం.. దేశ చరిత్రను తిరగరాసి మహిళా శక్తిని ప్రపంచానికి చాటిచెప్పేందుకు అందివచ్చిన సువర్ణావకాశమన్నారు. మహిళల వన్డే వరల్డ్ కప్ ఫైనల్..విజయం మనదేలి ఎన్నో ఏళ్లుగా భారతదేశ క్రీడాభిమానులు కలలు కంటున్న స్వప్నం. ఉమెన్స్ వరల్డ్ కప్ టోర్నీలో, ఫైనల్ కు చేరిన హర్మన్ సేన వరల్డ్ కప్ గెలవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానన్నారు. ఫైనల్ లో సౌతాఫ్రికాపై విజయం సాధించి సగర్వంగా త్రివర్ణ పతాక రెపరెపలు ప్రపంచానికి చూపాలని.. మీ విజయం ఎందరోకొ స్ఫూర్తినివ్వాలని కోరుకుంటూ, ఆల్ ది బెస్ట్ టీమిండియా అని అన్నారు. ఈ కార్యక్రమం లో దర్శి మురళి, టీడీపీ నాయకులు సానే సుబ్బయ్య, కర్ణ శ్రీను, పట్టణం లోని వివిధ హోదాలోని కూటమి శ్రేణులు ఉన్నారు.



# మానవత్వం చాటుకున్న మంత్రి పార్థసారథి

## ప్రమాదానికి గురైన వ్యక్తికి స్వయంగా సపర్యలు

; నిడమానూరు, (చైతన్యరథం): రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి మానవత్వాన్ని చాటుకున్నారు. నియోజకవర్గ పర్యటనకు వెళుతున్న సమయంలో నిడమానూరు హైవే వద్ద రోడ్డు ప్రమాదానికి గురైన ఒక వ్యక్తిని మంత్రి గమనించారు. తన కాన్వాయ్‌ను ఆపి, ప్రమాదానికి గురైన వ్యక్తి వద్దకు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. తక్షణమే మంత్రి తమ సొంత వాహనంలో ప్రమాదానికి గురైన సదరు వ్యక్తిని విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. అతనికి అత్యవసర వైద్యాన్ని తక్షణమే అందించాలని వైద్యాధికారులను మంత్రి ఆదేశించారు.

# మీ సాయం సూపర్ మేడమ్

## ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజుకు ప్రయాణికుల కృతజ్ఞతలు

ఇటీవల విజయనగరం రైల్వే స్టేషన్ లో పార్కింగ్ ఛార్జీలు పెంచడం వలన రోజువారీ ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుచున్నారని ప్రయాణికులు విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సమస్యను వాల్తేర్ రైల్వే సీనియర్ డీసీఎం దృష్టికి శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు తీసుకెళ్ళి వివరించారు. తదుపరి ఈ విషయమై రైల్వే అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పార్కింగ్ ఛార్జీలు కొంత మేరకు భారం తగ్గించేందుకు రైల్వే అధికారులు తగిన చర్యలు తీసు కున్నారు. దీనితొ ప్రయాణికులు శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు కలిసి ధన్యవాదాలు తెలిపారు.





# నరహంతక జోగి రమేష్ అరెస్టు సక్రమమే

## వైకాపా రాద్ధాంతం సిగ్గుచేటు : ఏపీ రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు

రాజమహేంద్రవరం, (చైతన్యరథం): నకిలీ మద్యం కేసులో జోగి రమేష్ అరెస్టు సక్రమమే అని ఏపీ రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు అన్నారు. ఆదివారం తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడారు. గత ఐదేళ్లు అధికారాన్ని అడ్డం పెట్టుకుని కల్తీ మద్యం వ్యాపారం చేసి వేల కోట్ల ప్రజా ధనాన్ని కొల్లగొట్టిన జోగి రమేష్ ను అరెస్టు చేయడం సరైన చర్యగా అభివర్ణించారు. పిచ్చి మద్యంతో సుమారు 30 వేల మంది ప్రాణాలు తీశారని ధ్వజమెత్తారు. నకిలీ మద్యం తాగి లక్షలాది మంది కిడ్నీ, లివర్, నరాల సమస్యలతో ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితిలో జోగి అరెస్టు సరైనదే అన్నారు. నకిలీ మద్యం కుట్రకు సూత్రధారి జోగి రమేష్ అంటూ పాత్రధారి జనార్ధన రావు బయట పెట్టిన తర్వాత కూడా అమాయకుడు అంటూ వైసీపీ ఆర్టిస్టులు మాట్లాడటం సిగ్గుచేటని సత్తిబాబు విమర్శించారు. కల్తీ మద్యంపై నానా యాగీ చేసిన జగన్ రెడ్డి అండ్ కో నేరస్తులపై కేసులు పెట్టి చర్యలు తీసుకుంటే ఎందుకు ఇంత ఉలికిపాటు అని ప్రశ్నించారు. తప్పు చేయకుంటే భయం ఎందుకు అన్నారు. వైసీపీ హయాంలోనే కల్తీ మద్యం తయారు చేశామని, జోగి రమేష్ సహకారంతోనే చేశామని చెప్తే వైకాపాకు సిగ్గు అనిపించడం లేదా అన్నారు. ఇంతటి కుట్రకు పాల్పడి, ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడటానికి వైసీపీ నేతలు సిగ్గుపడాలని చెప్పారు. బీసీ నేతను అరెస్టు చేస్తున్నారంటూ వైసీపీ నేతలు చేస్తున్న గోల అర్థరహితమని వ్యాఖ్యానించారు. తప్పు చేసిన వారిని అరెస్టు చేయడానికి కులం ఏమిటని ప్రశ్నించారు. అసలు బీసీల గురించి మాట్లాడే అర్హత వైసిపి నేతలకు లేదని అన్నారు. బీసీ బిడ్డ అమర్నాథ్ గౌడ్‌ని పెట్రోల్ పోసి తగలబెట్టేసింది వైసిపి నేతలు కాదా? అని ప్రశ్నించారు. అప్పుడు కులం ఎక్కడకి పోయిందని సత్తిబాబు మండిపడ్డారు. బీసీ నాయకుడు తోట చంద్రయ్యను నడిరోడ్డుపై కోడిని కోసినట్లుగా వైసీపీ నేతలు పీక కోసి చంపేస్తే ఆ పార్టీ వారంతా ఎక్కడున్నారని ప్రశ్నించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో దాదాపు 30 మంది బీసీ నేతలను వైసీపీ ఆరాచక శక్తులు అతికిరాతకంగా చంపేశారని గుర్తు చేశారు.

# అవినీతే అభివృద్ధికి అవరోధం



అమరావతి, (చైతన్యరథం): మన సమాజ అభివృద్ధికి.. అవినీతి అవరోధంగా ఉందని, దానిపై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్ అన్నారు. విజిలెన్స్ అవేర్నెస్ వీక్ -2025లో భాగంగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆదివారం ఉదయం సైకిల్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్ మాట్లాడుతూ అవినీతిపై ప్రజల్లో దేశవ్యాప్తంగా అవగాహన కల్పిస్తారన్నారు. ఇందుకోసం సైకిల్ ర్యాలీని చేపట్టామన్నారు. రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్టణం, తిరుపతిలలో కూడా సైకిల్ ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సైకిల్ ర్యాలీ.. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి ప్రారంభమైన. బెంజి సర్కిల్, బందరు రోడ్డు మీదుగా పోలీస్ కంట్రోల్ రూమ్ నుంచి ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియానికి చేరుకుంది.



# వెలకట్టలేనిది విద్యాబోధన

**ఉపాధ్యాయుల అభినందన సభలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి**

గిద్దలూరు, (చైతన్యరథం): ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గిద్దలూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందనీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఇతర మండలాల నుండి గిద్దలూరుకు విచ్చేసిన ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. కొత్తగా ఉపాధ్యాయులుగా నియమితులుఅయిన వారికి శు భాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది ఒక ఉపాధ్యాయుడు ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దేదుకు, సమాజంలో మంచి గుర్తింపు ఎదుగుదలకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. విద్య అనేది ఎవరు దొంగలిచలేని తరిగిపోని గొప్ప సంపద అని పేర్కొన్నారు. దేశంలో అక్షరాస్యతను పెంచి మూఢనమ్మకాలు దూరం చేసి అభివృద్ధికి విద్య ఎంతగానో ఉపయోగపడుతుందని మీ వంతుగా ఇంకా ఎంతోమందిని ఉన్నతంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉపాధ్యాయులంతా ఎమ్మెల్యేను శాలువా పులమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు కొత్తగా నియమితులఅయిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారమయ్యేలా ప్రతిపాదనలుండాలి

**అధికారులతో ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్**



ధర్మవరం, (చైతన్యరథం): ప్రజల ఇబ్బందులు తీరేలా, అలాగే గ్రామాలు, కాలనీల్లో సమస్యలు తీరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. 15వ ఆర్థక సంఘం నిధుల విడుదల నేపథ్యంలో ఆయన నియోజకవర్గంలోని తాడిమర్రి, బత్తలపల్లి, ధర్మవరం, ముదిగుబ్బ ఎంపీడీఓలు, ధర్మవరం మున్సిపల్ కమిషనర్లతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ధర్మవరంలోని శ్రీరామ్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో మండలాలు, పట్టణానికి చెందిన టీడీపీ ముఖ్య నాయకులు కూడా పాల్గొన్నారు. మండలానికి ఎంత మేర నిధులు రావచ్చు.. వాటితో ఎలాంటి పనులు చేస్తున్నారన్న అంశాల గురించి చర్చించారు. ఇటీవల నియోజకవర్గ వ్యాప్తంగా మీ సమస్య, మా బాధ్యత కార్యక్రమం నిర్వహించినప్పుడు ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఇందులో గ్రామాల్లో తాగునీరు, స్మశాన వాటికలు, డ్రైనేజీలు, రోడ్లువంటివి ఉన్నాయన్నారు. ముందుగా వీటికి ప్రధాన్యత ఇస్తూ పనుల రూపకల్పన చేయాలని శ్రీరామ్ సూచించారు. ప్రధాన్యత వారిగా పనులు చేపట్టాలన్నారు. ధర్మవరం పట్టణంలోని అన్ని వార్డుల్లో సమస్యలు చెప్పారని, వాటి పై దృష్టి సారించాలని కమిషనర్ తో అన్నారు. ముందుగా గ్రామాలు, కాలనీల్ని ఒకసారి పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

# యథా జగన్ రెడ్డి.. తథా జోగి రమేష్!

**నకిలీమద్యం కేసులో దుష్టసంహారం మొదలయింది : ఏపీ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్**



మైలవరం, చైతన్యరథం) : వైసీపీ నాయకులు తప్పులు చేయటం, దోచుకోవటం, దాచుకోవటం బాగా అలవాటని, ఏపీ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్ ఆరోపించారు. డైవర్షన్ పాలిటిక్స్ కి పెట్టింది పేరు గా వైసీపీకి తప్పులు చేయటమనేది వాళ్ల డి.ఎన్.ఎలోనే ఉందని ధ్వజమెత్తారు. అందుకే నకిలి మద్యంలో కేసులో సంబంధం వున్న జోగి రమేష్ అమ్మవారి ముందు దొంగ ప్రమాణం చేశాడన్నారు. అందుకే పాపం పండి అరెస్టు జరిగిందని అన్నారు. నకిలీ మద్యం కేసులో జోగి రమేష్ అరెస్ట్ పై ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నకిలీ మద్యం కేసులో అరెస్ట్ అయిన జనార్ధన్ రావు ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగానే జోగి రమేష్‌ను సిట్ అధికారులు, పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. ఈ అరెస్ట్‌కు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎలాంటి సంబంధం లేదన్నారు. తన అరెస్ట్ గురించి ముందే గ్రహించిన జోగి రమేష్ తన స్థాయి పెంచుకోవటానికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ నిందలు మోపడం జరిగిందన్నారు. జోగి రమేష్ ఒక బచ్చా అంటూ.... రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావాలనే సంకల్పంతో కృషి చేస్తున్న సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్‌కు జోగి రమేష్ గురించి ఆలోచించేంత తీరక లేదన్నారు. జనార్ధన్ రావు నకిలీ మద్యంలో కేసులో జోగి రమేష్‌కి సంబంధం వుందని వాంగ్మూలం ఇచ్చిన తర్వాతే జోగి రమేష్‌పై సిట్, పోలీసులు అధికారులు దృష్టి సారించారన్నారు. ఇప్పుడు అరెస్ట్ అయిన జోగి రమేష్ విచారణలో నకిలీ మద్యం వెనక వున్న అసలు కీలక సూత్రధారి వైఎస్ జగన్ పేరు చెప్పటం ఖాయమన్నారు. దొంగతనం చేసి ప్రతి దొంగ ముందు తాను నిర్ధోషినే అంటాడు.. పోలీసుల విచారణలో అన్ని నిజాలు బయటకు వస్తాయని, అలాగే జనార్ధన్ రావు పోలీసులు విచారణలో జోగి రమేష్ పేరు బయటికి వచ్చిందన్నారు. తప్పు చేసిన దొరికిపోయిన జోగి రమేష్ తన అరెస్ట్ సమయంలో కులం గుర్తు రావటం సిగ్గు చేటు అన్నారు. బీసీనని చెప్పుకుంటున్న జోగి రమేష్ తనకు వున్న వందల కోట్లు రూపాయలు బీసీలకు పంచిపెట్టాలన్నారు. తన అరెస్ట్ ను డైవర్షన్ చేయటానికి జోగి రమేష్ రకరకాలు ప్రయత్నాలు చేశాడన్నారు. ఈ రాష్ట్రంలో బిసిలకు అధికారం హక్కును తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కల్పిస్తే, ఆ తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు కొనసాగించారన్నారు. వాళ్ల వల్లే వై.ఎస్ జగన్ బీసీలకు వైసీపీలో అరకొర పదవులు ఇచ్చాడన్నారు. అని గుర్తు చేశారు. తను బీసీ కాబట్టే అరెస్ట్ చేస్తున్నారని జోగి రమేష్ మాట్లాడితే నమ్మటానికి ప్రజలెవ్వరూ సిద్దంగా లేరన్నారు. బిసి కార్డ్ మీద లబ్ది పొందిన జోగి రమేష్ ఒక బీసీకి సాయం చేసిన దాఖలాలు లేవన్నారు. జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఎంతో మంది బిసిల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. ఆ సమయంలో జోగి రమేష్ కు బీసీలు ఎందుకు గుర్తు రాలేదంటూ ప్రశ్నించారు. పోలీసులు అరెస్ట్ చేసే సమయంలో కులం గుర్తు రావటం చాలా దురదృష్టకరమన్నారు. వై.ఎస్ .జగన్ తన హయంలో నకిలీ మద్యం తయారు చేయించి అమ్మటం ఒక అలవాటుగా మారింది. అందుకే డిజటల్ పేమెంట్స్ వైన్స్ షాపుల దగ్గర తీసివేశారు. ఈ మద్యం కుంభకోణం కేసులో కూడా తాడేపల్లి ప్యాలెస్ కు డబ్బు చేరినట్లు చెప్పారు. నకిలీ మద్యం కేసులో జోగి రమేష్ వెనుక జగన్ ఉన్నాడన్నారు. అందుకే ఈ వ్యవహారం గత ప్రభుత్వం లో బయటకు పొక్కలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఈ నకిలీ మద్యం వెలుగులోకి తీసుకురావటం జరిగిందన్నారు. టీడీపీ తరుపున జయచంద్రారెడ్డి పోటీ చేసినా సరే అరెస్ట్ జరిగిందని, తక్షణం సీఎం చంద్రబాబు పార్టీ నుంచి సస్పెండ్ చేయటం జరిగిపోయిందన్నారు. వైసిపి నాయకులు ఒక పథకం ప్రకారమే జయచంద్రారెడ్డిని టీడీపీలోకి పంపారన్నారు. నకిలీ మద్యం కేసుకి సంబంధించి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వచ్చి ప్రమాణాలు చేయాలని జోగి రమేష్ అడగటం, తాను తప్పు చేయలేదని అమ్మవారి గుడిలో ప్రమాణం చేయటంతో పాపం పండిందన్నారు. ఈ కేసుకి వాళ్లకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. జగన్ మోహన్ రెడ్డి బాబాయ్ వివేకా నందరెడ్డిని హత్య చేయించాడన్నారు. 42 వేల కోట్లు దోచుకున్నాడన్నారు.హత్య చేయించలేదని, డబ్బులు దోచుకోలేదని ప్రమాణం చేస్తే తప్పు చేయనట్లేనా అంటూ ప్రశ్నించారు. వైసీపీలో జగన్ పెద్ద దొంగ అయితే జోగి రమేష్ లాంటి నాయకులు చిన్న దొంగలు అంటూ చురకలు అంటించారు. దమ్ముంటే అరెస్ట్ చేయాలన్న జోగి రమేష్ పోలీసులు వచ్చే సరికి పిల్లిలాగా బాత్ రూమ్‌లోకి పారిపోయి దాగున్నాడని ఎద్దేవా చేశారు. తప్పు చేశాధు కాబట్టే పోలీసుల ఎదుట నిలబడి సమాధానం చెప్పలేకపోతున్నాడన్నారు. వైసీపీ పాలనలో తనతో పాటు టిడిపి నాయకుల్ని అరెస్ట్ చేయటానికి ఎన్నో సార్లు పోలీసులు వచ్చారు. తాము తప్పు చేయలేదు కాబట్టి పోలీసులను చూసి పారిపోలేదని, ధైర్యంగా నిలబడి పోరాడమన్నారు. జోగి రమేష్ కు నిజాయితీ లేకపోవడం వల్లే పోలీసుల్ని చూసి పారిపోవటానికి ప్రయత్నించాడన్నారు. ఏ ప్రభుత్వంలోనైనా ఎమ్మెల్యేలు అవినీతి చేస్తే జైలు వెళ్లాల్సిందేనన్నారు. రాష్ట్రాన్ని వైసీపీ నాయకులు నాశనం చేశారన్నారు. ఇందులో ప్రధాన పాత్ర జగన్ మోహన్ రెడ్డి పోషిస్తే ఆ తర్వాత పాత్ర జోగి రమేష్ తోడుదొంగయ్యాడన్నారు. వైసీపీ నాయకులు నకిలీ మద్యం సరాఫరా చేసి రాష్ట్రంలోని ప్రజలకు స్లో పాయిజన్ ఇచ్చారని మండిపడ్డారు. ప్రజల ప్రాణాలు తీసి డబ్బులు దోచుకున్నారన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళతామన్నారు. వైసీపీ నాయకులు ఇంకా ఓవర్ యాక్షన్ చేస్తే నకిలీ మద్యం తాగి చనిపోయిన వారి కుటుంబ సభ్యులతో తాడేపల్లి ప్యాలెస్ ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. జోగి రమేష్ మంచోడని మరో దొంగ జగన్ సర్టిఫికేట్ ఇవ్వడం విశేషమన్నారు. జనార్ధన్ అంత స్పష్టంగా చెప్పినా జగన్ చిలక పలుకులు పలకటం ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. మద్యం షాపుల్లో ఆన్ లైన్ లావాదేవీలు లేకుండా చేసి జగన్ కోట్ల రూపాయాలు దోచుకున్నాడన్నారు. వైసీపీ నాయకులు వైఎస్ జగన్ ఎన్ని డ్రామాలు ఆడినా, కల్తీ మద్యం కేసులో పాత్రధారులు, సూత్రధారులు అందరూ జైలుకు వెళ్లడం ఖాయమన్నారు.

జోన్-5 (నంద్యాల, కర్నూలు, హిందూపురం, అనంతపురం, కడప)
చైతన్యరథం

# సీపీ బ్రౌన్ గ్రంథాలయాభివృద్ధికి కృషి చేయాలి

## సాహితీ వేత్తలకు, స్థితిమంతులకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపు



కడప, చైతన్యరథం): తెలుగువారు ఏ ప్రాంతంలో ఉన్నా మాతృభాషలో మాట్లాడటాన్ని అలవాటు చేసుకోవాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను ఆయన కోరారు. కడపలోని సీపీ బ్రౌన్ గ్రంథాలయంలో డాక్టర్ జానమద్ది హనుమచ్ఛాస్త్రి శతజయంతి ముగింపు ఉత్సవాల్లో వెంకయ్యనాయుడు పాల్గొని మాట్లాడారు. తెలుగు భాష కోసం సీపీ బ్రౌన్ తన జీతాన్ని జీవితాన్ని త్యాగం చేస్తే.. కడపలో ఆయన పేరుతో గ్రంథాలయం నెలకొల్పేందుకు హనుమచ్ఛాస్త్రి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. సీపీ బ్రౌన్ గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు సాహితీవేత్తలంతా కృషి చేయాలని కోరారు. జానమద్ది సాహితీ పీఠం పేరుతో ఆయన కుమారుడు, ట్రస్టీ విజయ్ భాస్కర్ ఏటా తెలుగు సాహితీవేత్తలను సత్కరించడం మంచి పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జ్యోతిర్మయి తెలుగులో చక్కగా మాట్లాడటం సంతోషంగా ఉందని వెంకయ్య అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ పంచ సహస్రావధాని మేడసాని మోహన్, కర్ణాటకలో 20 లక్షల పుస్తకాలతో గ్రంథాలయం ఏర్పాటు చేసిన అంకె గౌడ, ప్రముఖ రంగస్థల నటుడు గుమ్మడి గోపాలకృష్ణ, ప్రముఖ సాహితీవేత్త అనంత పద్మనాభరావులను సత్కరించారు. అంతకుముందు సీపీ బ్రౌన్ గ్రంథాలయాన్ని వెంకయ్యనాయుడు సందర్శించారు. అక్కడ ఉన్న పుస్తకాలు, తాళపత్ర గ్రంథాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయ అభివృద్ధికి స్వర్ణ భారత్ ట్రస్ట్ తరపున ఆయన ఐదు లక్షల రూపాయల విరాళం ప్రకటించారు.

### మొంథా దెబ్బకు చుక్కలంటిన కూరగాయల ధరలు



మొంథా తుపాను దెబ్బవు కూరగాయల ధరలు కొండెక్కాయని సామాన్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విజయవాడ నగరంలో పెరిగిన ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతుల వల్ల ధరలు అమాంతం పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు.



# కురువ కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమిపూజ

## పాల్గొన్న ఎంపీలు పార్థసారథి, నాగరాజు, కృష్ణయ్య తదితరులు

కర్నూలు, (చైతన్యరథం): పట్టణంలోని బీర లింగేశ్వర స్వామి దేవస్థానం దగ్గర కురువల కార్తీక మాస వన భోజనాల కార్యక్రమానికి హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బికే పార్థసారథి హాజరయ్యారు. కురువ కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఎంపీ నిధుల నుండి 25 లక్షల రూపాయలు కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు కేటాయించారు. ఈ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ సభ్యుడు బస్తిపాటి నాగరాజు, మాజీ రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఉమ్మడి కర్నూలు జిల్లా కురవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోటెత్తిన రామతీర్థం

## గంటల తరబడి క్యూలైన్లలో భక్తులు

ఆళ్లగడ్డ, (చైతన్యరథం): పుట్టాలమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసింది. కార్తిక మాసం కావడంతో దూరప్రాంతాల నుంచి భక్తులు ప్రత్యేక వాహనాల్లో అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఉపవాస దీక్షలతో "పుణ్య స్నానాలు ఆచరించి కార్తిక దీపాలు వెలిగించారు. పుట్టాలమ్మ, పరశురామలింగేశ్వర, శ్రీవల్లీ "దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో అమ్మవారి దర్శనం కోసం గంటల తరబడి భక్తులు క్యూ లైన్లలో వేచి ఉన్నారు.



# మంచి మనసున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా పరిటాల శ్రీరామ్



ధర్మవరం, (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ఈ ప్రభుత్వానికి విద్య, వైద్యమే మొదటి ప్రధాన్యత అని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ధర్మవరం మండలం దర్శినమలకు చెందిన అంజనాబాయికి 70వేలు, ముదిగుబ్బ మండలం రాఘవంపల్లికి చెందిన వినయ్ కు 19వేల రూపాయల చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి, శ్రీరామ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ వైద్యం విషయంలో ఈ ప్రభుత్వం ఎక్కడా రాజీ పడటం లేదన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలకు ఎక్కడా ఆటంకం కల్గకుండా ప్రభుత్వం చూస్తోందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలు అందని వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్టు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అడిగిన వెంటనే సాయం చేస్తున్నారని శ్రీరామ్ అన్నారు.

# విజేతలై ప్రపంచ కప్‌ను ముద్దాడాలి

## భారత క్రికెట్ క్రీడామణులకుప్రభుత్వ విప్ జగదీశ్వరి పిలుపు

పార్వతీపురం, (చైతన్యరథం): గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల(పిటిజి) బాలికలు, భద్రగిరిలో ఆదివారం ముంబై వేదికగా జరుగుతున్న ఉమెన్స్ వన్డే వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ను పాఠశాల విద్యార్థినులతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి వీక్షించారు. ముంబైలో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఉమెన్స్ వరల్డ్ కప్ ఫైనల్లో ఇండియా టీం గెలవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. సెమీఫైనల్ లో ఆస్ట్రేలియాను చిత్తు చేసిన జోష్‌లో ఉన్న ఇండియా టీం ఫైనల్ మ్యాచ్‌లోనూ గెలిచి తొలి ప్రపంచ కప్పును ముద్దాడాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, పాఠశాల ప్రధానాచార్యులు, మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నిమ్మక సింహాచలం, మాజీ ఎంపీటీసీ మండంగి ప్రసాద్, శరత్ కూటమి నాయకులు, కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.



# సంక్షేమపాలనకు చిరునామా సీఎం చంద్రబాబు

## నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి



నెల్లూరు, (చైతన్యరథం): పెద్దమ్మా.. ఆరోగ్యం ఎలా ఉంది..? మీ నెలవారి ఖర్చులకు సీఎం చంద్రబాబు పింఛను పంపారు.. అంటూ నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరించారు. 16వ డివిజన్ బాలాజీ నగర్ లోని పలు ప్రాంతాల్లోని లబ్ధిదారులకు ఆయనే స్వయంగా ఇంటికి వెళ్ళి యోగ క్షేమాలు అడిగి పింఛను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు దయవల్ల తమ నెలవారి ఖర్చులకు, మందులకు నగదు వస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం కోటంరెడ్డి మాట్లాడారు. ఇచ్చిన హామీ.. చెప్పిన మాట ప్రకారం పింఛను పెంచి అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబు నాయుడు దక్కుతుందని వెల్లడించారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి ని సైంధవుడిలా అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. మరో 30 ఏళ్లు చంద్రబాబు అధికారంలో ఉండటం ఉంటారని.. దేశంలో ఏపీ నంబర్ వన్ స్థానంలోకి రావడం ఖాయమన్నారు.. అవినీతి అక్రమాలు చేసిన జగన్ జైలుకు వెళ్తే వైసీపీ పార్టీ బంగాళాఖాతంలో కలిసిపోతుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సాయి, యూనిట్ ఇంచార్జ్ లు హనీఫ్ , కేవీ రెడ్డి, కో యూనిట్ ఇంచార్జ్‌లు రాజు, బూత్ కన్వీనర్ గురు, సతీష్, సచివాలయ ఉద్యోగులు, స్థానిక టీడీపీ నేతలు హాజరయ్యారు..



## చెరువులో చేపలు పడుతూ రాహుల్‌గాంధీ సందడి

బెగుసరాయ్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బెగుసరాయ్‌లోని స్థానిక మత్స్యకారులతో ఆదివారంనాడు సందడి చేశారు. మత్స్యకారులు చేపలు పడుతుంటడం చూసి పడవలో చెరువు మధ్యకు చేరుకున్నారు. పడవ లోంచి కాలువలోకి దూకి, ఈదుకుంటూ వారి వద్దకు వెళ్లారు. వారితో కలిసి వల పట్టుకుని చేపలు పడుతూ ముచ్చటిం చారు. అనంతరం వారితో ఫోటోలు దిగారు. ఇందుకు సంబం ధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రాహుల్ తన ట్రేడ్ మార్క్ టీ-షర్ట్, నలుపు రంగు ట్రౌజర్‌తో కనిపించగా, ఆయనతో పాటు వికాస్ శీల్ ఇన్సాఫ్ చీఫ్, మహాగట్‌బంధన్ ఉప ముఖ్యమంత్రి అభ్యర్థి ముఖేష్ సహానీ, కాంగ్రెస్ నేత కన్హయ్య కుమార్ కూడా సందడి చేశారు. జాలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను రాహుల్ ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. బీహార్ ఆర్థికవ్యవస్థలో మత్స్యకారులు కీలక పాత్ర పోషిస్తున్నారని రాహుల్ ఎన్నికల ప్రచారంలో పలుమార్లు పేర్కొన్నారు. మత్స్యకారుల వేటపై నిషేధం ఉండే మూడు నెలలు ప్రతి కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సాయం చేస్తామని కూడా 'ఇండియా' కూటమి హామీ ఇచ్చారు.

**చాలా హ్యాపీగా ఉంది**

బెగుసరాయ్‌లో మత్స్యకారులను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని, జాలర్లు ఎన్నో సమస్యలు, పోరాటాలు ఎదుర్కొంటున్నప్పటికీ వారి పనితీరు చాలా ఆసక్తిగా ఉందని అన్నారు. వారి కఠోర శ్రమ, అభిరుచి చాలా స్ఫూర్తి దాయకంగా ఉందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మత్స్యకారులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి హక్కులు, గౌరవాన్ని పాదుకొలిపేందుకు తాను బాసటగా నిలుస్తానని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పేర్కొన్నారు.

## రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### 18 మంది దుర్మరణం

రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ కారు రోడ్డు పక్క ఆగి ఉన్న వాహనాన్ని ఢీకొట్టడంతో 18 మంది అక్కడికక్కడే చనిపోయారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. జోద్‌పూర్, సుర్ సాగర్ ప్రాంతానికి చెందిన 22 మంది బికనేర్‌లోని కోలాయత్ గుడికి వెళ్లారు. దర్శనం చేసుకుని ఆదివారం టెంపో కారులో ఇంటికి తిరిగి వస్తూ ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఫలోడి జిల్లాలోని మటోడా ఏరియాలో ఊహించని దారుణం చోటుచేసుకుంది. టెంపో కారు రోడ్డు పక్క ఆగి ఉన్న ఓ వాహనాన్ని ఢీకొట్టింది. ఢీకొట్టిన వేగానికి టెంపో నుజ్జునుజ్జయింది. టెంపోలో ప్రయాణిస్తున్న 18 మంది భక్తులు అక్కడికక్కడే చనిపోయారు. మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెనువెంటనే రంగంలోకి దిగారు. సహాయక చర్యలు మొదలు పెట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీశారు. గాయపడ్డ వారిని ఆస్పత్రికి తరలించారు. ఇక, ఈ సంఘటనపై ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.





# ఆపరేషన్ సిందూర్ షాక్ నుంచి పాక్, కాంగ్రెస్ కోలుకోలేదు

**- రాజకుటుంబం నిద్రలేని రాత్రులు గడిపింది**

**- బీహార్ ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ**

'ఆపరేషన్ సిందూర్ షాక్ నుంచి పాకిస్థాన్, కాంగ్రెస్‌లు ఇంకా కోలుకోలేకపోయాయని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆ ఆపరేషన్ సమయంలో దాయాది దేశంలో ఉగ్ర స్థావరాలపై బాంబులు పడుతుంటే.. ఇక్కడ కాంగ్రెస్ రాజ కుటుంబం నిద్రలేని రాత్రులు గడిపిందన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆరాలో నిర్వహించిన ప్రచార సభలో ప్రతిపక్షాలపై ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. 'జంగరరాజ్‌ను బీహార్ ప్రజలు మర్చిపోలేదని, ఆ నేతలు చరిత్రలోనే అత్యంత దారుణమైన ఓటమిని చవిచూడబోతున్నారని చెప్పారు.

**'తుపాకీ ఎక్కుపెట్టి సీఎం అభ్యర్థిత్వం..**

"ఆర్జేడీకి అనుకూలంగా సీఎం అభ్యర్థిని ప్రకటించాలని కాంగ్రెస్ అనుకోలేదు. తేజస్వీ యాదవు ముఖ్యమంత్రి అభ్యర్థిగా అంగీకరించేందుకు హస్తం పార్టీ ఎప్పుడూ సిద్ధంగా లేదు. కానీ.. కాంగ్రెస్ తలపై తుపాకీ ఎక్కు పెట్టి మరీ ఆర్జేడీ ఆ అవకాశాన్ని దక్కించుకుంది. ఎన్నికల ఆనంతరం ఆ పార్టీల నేతలు పరస్పరం పోట్లాడుకుంటారు. మహా కుంభమేళాను ఇరు పార్టీల నేతలు అవమానించారు. ఓ కాంగ్రెస్ నేత ఛర్ పూజను అపహాస్యం చేశారు. ఇకపై ఎవరూ అలా చేసేందుకు ధైర్యం చేయనంతగా వారికి గుణపాఠం నేర్పాలి. "జాతీయ భద్రత, సైన్యానికి మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. 'వన్ ర్యాంక్ వన్ పెన్షన్'ను అమలు చేస్తోంది. జమ్మూకశ్మీర్లో ఆర్టికల్ 370ని రద్దు చేశాం. ఉగ్రవాదులను వారి గడ్డపైనే శిక్షించాలని ప్రతిజ్ఞ చేశాం. 'ఆపరేషన్ సిందూర్ రూపంలో దాన్ని నెరవేర్చాం. పొరుగు దేశంలోని ఉగ్రస్థావరాలపై దాడులు చేస్తున్నప్పుడు.. కాంగ్రెస్ రాజకుటుంబానికి నిద్ర కరవైంది. 'ఆపరేషన్ సిందూర్ షాక్ నుంచి పాక్, కాంగ్రెస్‌లు ఇంకా కోలుకోలేదు" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.



**చొరబాటుదారులను తరిమికొట్టాలి**

ఇందిరా గాంధీ హత్య అనంతరం చెలరేగిన హింసను ప్రస్తా విస్తూ.. 1984లో దాదాపు ఇదే సమయంలో ఢిల్లీలో సిక్కులను ఊచకోత కోశారు. ఈ మారణహోమం విషయంలో కాంగ్రెస్ ఇంకా క్షమాపణ చెప్పలేదు. దోషులను ప్రోత్సహిస్తోంది" అని ఆరోపించారు. రాహుల్ గాంధీ చేపట్టిన ఓటరు అధికార్ యాత్రను పరోక్షంగా ఉటంకిస్తూ.. చొరబాటుదారులను కాపాడేందుకే ఈ ర్యాలీ నిర్వహించారని, వారిని తరిమి కొట్టాలన్నారు. ఎన్డీయే మేనిఫెస్టోలో నిజాయతీ, దార్శనికత కనిపిస్తోందని, ప్రతిపక్షాల హామీల పత్రం మొత్తం అబద్ధాలతో నిండి ఉందని విమర్శించారు.

# ఎల్‌వీఎం 3 సిరీస్‌లో ఇది 8వ విజయం

**సీఎంఎస్ 3 ఉపగ్రహ ప్రయోగం సక్సెస్‌పై ఇస్రో ఛైర్మన్ నారాయణన్**



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఆదివారం కీలక రాకెట్ ప్రయోగం చేపట్టింది. 'సీఎంఎస్-03' ఉపగ్రహంతో కూడిన 'ఎల్‌వీఎం3-ఎం5' వాహక నౌక శ్రీహరికోట నుంచి నింగిలోకి దూసుకెళ్లింది. సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్‌లోని రెండో ప్రయోగ వేదిక నుంచి దీన్ని ప్రయోగించారు. ఈ ఉప గ్రహం బరువు 4,410 కిలోలు. దీన్ని జియో సింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (జీటీవో)లోకి ప్రవేశపెట్టింది. భారత భూభాగం నుంచి ఈ కక్ష్యలోకి ప్రయోగించిన శాటిలైట్లన్నింటిలోకీ ఇదే అత్యంత బరువైనది. ఈ ప్రయోగం ఇస్రో ఛైర్మన్ నారాయణన్ కీలక కామెంట్స్ చేశారు. 'ఎల్‌వీఎం 3-ఎం5' రాకెట్ సీఎంఎస్-05 శాటిలైట్‌ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టిందని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ అన్నారు. ఇది ఎల్ వీఎం సిరీస్‌లో 8వ విజయం అని ఆయన తెలిపారు. గతంలో చంద్రయాన్ - 3 ప్రయోగంలో ఎల్‌వీఎం3 రాకెట్ విజయవంతంగా చంద్రుడి సౌత్ పోల్‌పై ల్యాండర్, రోవర్‌ని దింపిందని గుర్తు చేశారు. ఈ ప్రయోగాన్ని సక్సెస్ చేసిన ఇస్రో ఫ్యామిలీ మొత్తానికి అభినందనలు అంటూ, అందరూ ఐకమత్యంగా, లక్ష్యంతో పనిచేశారని వెల్లడించారు. బాహుబలి రాకెట్ ద్వారా మరెన్నో శాటిలైట్లని నింగికి పంపే వీలుందని, మొదటిసారి క్రియోజనిక్ ఇంజన్‌లో రీఇగ్నైట్ విజయవంతంగా జరిగిందని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ తెలిపారు.

ఇక సీఎంఎస్-03 ఉపగ్రహం విషయానికి వస్తే.. దీని ద్వారా సమాచార వ్యవస్థ మెరుగుపడటంతో పాటు సముద్ర వాతావరణ పరిస్థితులను తెలుసుకోవచ్చు. ప్రధానంగా భారత నౌకాదళం కోసం దీన్ని రూపొందించారు. కడలిలో మోహరించిన మన యుద్ధనౌకలు, జలాంతర్గాములు, భూనియంత్రణ కేంద్రాలతో భద్రమైన కమ్యూనికేషన్లు సాగించేందుకు ఈ శాటిలైట్ తోడ్పాటు అందిస్తుంది. భారత తీరం నుంచి 2000 కిలోమీటర్ల దూరం వరకూ విస్తరించిన సాగర జలాల్లో సేవలు అందించగలదు. దీన్ని జీశాట్-7ఆర్ అని కూడా పిలుస్తారు. ఇస్రో సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి జీశాట్-7 స్థానంలో దీన్ని ప్రయోగించారు.

# ఆ నేరం ప్రేమతో జరిగింది..కామంతో కాదు

**- పోక్సో కేసులో దోషికి శిక్ష రద్దు**

**- సుప్రీంకోర్టు తీర్పు**

పోక్సో కేసులో ఒక దోషికి విధించిన శిక్షను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు అరుదైన తీర్పునిచ్చింది. ఆ వ్యక్తి బాధితురాలినే వివాహం చేసుకోవడం.. ఓ బిడ్డ జన్మించడం.. వారు ప్రశాంత కుటుంబ జీవితాన్ని గడుపుతున్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుంది. ఈ నేరం ప్రేమతో జరిగిందని.. కామంతో కాదని పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద సంక్రమించిన ప్రత్యేక అధికారాలను ఉపయోగించి నిందితుడి శిక్షను రద్దు చేస్తూ సుప్రీం కోర్టు నిర్దోషిగా విడుదల చేసింది. బాలికను కిడ్నాప్ చేసి.. లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి చెన్నై ట్రయల్ కోర్టు 2018లో పదేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది.



ఈ తీర్పును మద్రాస్ హైకోర్టులో నింది తుడు సవాల్ చేశాడు. బాధితురాలిని తాను వివాహం చేసుకున్నానని.. బిడ్డతో సంతోషంగా ఉన్నామని పేర్కొన్నాడు. అయితే మద్రాస్ హైకోర్టు ఆ పిటిషన్‌ను కొట్టేయడంతో నిందితుడు 2021లో సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. బాధితురాలు కూడా కోర్టు ముందు అఫిడవిట్ దాఖలు చేస్తూ.. తాను సదరు వ్యక్తితోనే జీవితాంతం కలిసి ఉండాలనుకుంటున్నట్లు స్పష్టం చేసింది. దీన్ని పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం నిందితుడికి విధించిన శిక్షను రద్దు చేసింది. భార్యాబిడ్డలను విడిచిపెట్టకుండా జీవితాంతం గౌరవంగా చూసుకోవాలని అతడికి షరతు విధించింది.

# ఆహారం లూటీ చేస్తున్న హమాస్

## సాయం ట్రక్కులపై దాడి - వీడియోలు విడుదల చేసిన అమెరికా

సుదీర్ఘ యుద్ధం తర్వాత ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య ఇటీవల కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన సంగతి తెలిసిందే. అమెరికా జోక్యంతో సంధి కుదిరినప్పటికీ.. వాటిని ఉల్లంఘిస్తూ గాజాపై ఇజ్రాయెల్ మెరుపుదాడులు కొనసాగిస్తోంది. దీంతో కాల్పుల విరమణ ఒప్పందంతో ఊపిరి పీల్చుకుంటున్న పాలస్తీనావాసుల్లో మళ్లీ గుబులు మొదలైంది. మరోవైపు గాజా ప్రజల కోసం పంపుతున్న మానవతా సాయాన్ని హమాస్ కార్యకర్తలు అడ్డుకుంటున్నారని అమెరికా ఆరోపించింది. అందుకు సంబంధించిన డ్రోన్ దృశ్యాలను యూఎస్ సెంట్రల్ కమాండ్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. శనివారం దక్షిణ గాజా స్ట్రిప్‌లోకి ప్రవేశించిన సహాయ ట్రక్కును హమాస్ కార్యకర్తలు అడ్డుకున్న దృశ్యాలు వీడియోలో కనిపిస్తున్నాయి.



డ్రైవర్‌పై దాడి చేసి.. దానిని లూటీ చేసినట్లు అమెరికా వెల్లడించింది. అంతర్జాతీయ భాగస్వాముల నుంచి గాజా ప్రజలకు అందే మానవతా సాయాన్ని కూడా హమాస్ అడ్డుకుంటుండడంపై అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆకలితో అలమటించిపోతున్న గాజా ప్రజలకు చేరాల్సిన సాయాన్ని అందకుండా చేసి.. హమాస్ అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందని విమర్శించారు. గాజాలో శాంతి నెలకొల్పడానికి ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలకు అంతర్జాతీయంగా వస్తున్న మద్దతును ఇటువంటి ఘటనలు బలహీనపరుస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం దాదాపు 40 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు గాజా ప్రజలకు మానవతా సహాయాన్ని అందిస్తున్నాయన్నారు. అమెరికా మధ్యవర్తిత్వంతో హమాస్, ఇజ్రాయెల్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిన తర్వాత కూడా ఇజ్రాయెల్ గాజాపై దాడులు కొనసాగిస్తోంది.

దక్షిణ గాజాలో తమ బలగాలపై హమాస్ కాల్పులు జరిపినందుకే ఈ ఆదేశాలిచ్చామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వెల్లడించారు. ప్రస్తుతం కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా బందీల మృతదేహాలను హమాస్ సంస్థ ఇజ్రాయెల్‌కు అప్పగిస్తోంది.

# మళ్లీ.. పాక్ పిచ్చివాగుడు!

## ఘర్షణలతో తమను బిజీ చేస్తున్నారంటూ భారత్‌పై ఏడుపు

భారత్‌పై పాకిస్థాన్ మరోసారి పిచ్చి ప్రేలాపనలకు దిగింది. అఫ్గాన్‌తో ఘర్షణల నేపథ్యంలో పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ భారత్‌పై నిందలు మోపారు. ఘర్షణలతో తమను బిజీగా ఉంచాలనే వ్యూహాలను భారత్ అనుసరిస్తోందని ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఆరోపించారు. అఫ్గాన్‌తో ఘర్షణల విషయంపై ఖవాజా పదే పదే భారత్‌పై నిందలు మోపేందుకు ప్రయత్నిస్తున్నారు. అఫ్గాన్‌తో తాజా ఘర్షణలు ఆపేందుకు ఖతార్, తుర్కియే చేస్తున్న మధ్యవర్తిత్వ ప్రయత్నాలు ఆశాజనకంగా ఉన్నాయని ఖవాజా అన్నారు. అయితే, తూర్పు, పశ్చిమ సరిహద్దుల ఘర్షణల్లో తాము నిమగ్నమయ్యేలా భారత్ ప్రణాళికలు రచిస్తోందని ఆరోపించారు. అఫ్గాన్ ఘర్షణలు, ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అఫ్గానిస్థాన్ మాజీ అధ్యక్షుడు అష్రఫ్ ఘనీ కాలంనుంచీ భారత్ తమపై పరోక్ష యుద్ధం చేస్తోందని ఆరోపించారు. దీనికి సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయన్నారు. అవసరమైతే వాటిని బయట పెడతామన్నారు. ఇంతకుముందు కూడా భారత్ తరపున అఫ్గాన్ పరోక్ష యుద్ధం చేస్తోందంటూ ఆసిఫ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు.

ఈ సందర్భంగా తమ దేశంలో అఫ్గాన్‌వాసులు అక్రమంగా ఉండటాన్ని పాక్ అంతర్జాతీయ స్థాయిలో లేవనెత్తిందని ఆసిఫ్ పేర్కొన్నారు. అఫ్గాన్‌నుంచి ఏదైనా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు జరిగితే.. దానికి ఆ దేశమే జవాబుదారీగా ఉంచే నిబంధనలు చర్చల్లో ఉన్నాయన్నారు. తమవైపునుంచి ఎలాంటి శత్రు కార్యకలాపాలు జరగడం లేదన్నారు. అఫ్గానే కాల్పుల విరమణ ఉల్లంఘనకు



పాల్పడుతోందని ఆరోపించారు. ఇటీవల పాక్-అఫ్గాన్ సరిహద్దుల్లో నెలకొన్న ఘర్షణల నేపథ్యంలో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత క్షీణించాయి. ఈ క్రమంలో కాల్పుల విరమణ కొనసాగింపునకు రెండు దేశాలు ఇటీవల అంగీకరించాయి. వీటిమధ్య సయోధ్య కుదిర్చేందుకు తుర్కియే, ఖతార్‌లు ప్రయత్నిస్తున్నాయి. నవంబరు 6న ఇరుదేశాల మధ్య మరోసారి చర్చలు జరగనున్నాయి.

# స్వేచ్ఛాయుత వాణిజ్యానికి దూరంగా తీర్మానం

## ట్రంప్ ఆగ్రహానికి గురికాకుండా ఎపెక్ జాగ్రత్త

దక్షిణ కొరియా నగరం గ్యాంగ్జులో రెండు రోజులపాటు కొనసాగిన '21 ఆసియా-పసిఫిక్ రిమ్ నేషన్స్' నేతల వార్షిక సదస్సు శనివారం ముగిసింది. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లను అధిగమించటానికి ప్రాంతీయ ఆర్థిక సహకారాన్ని పెంపొందించుకోవాలని సదస్సులో తీర్మానించారు. ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార (ఎపెక్) సదస్సు




అనే మౌలిక అంశాలను ప్రస్తావించకుండా ఆర్థిక సహకారాన్ని పెంపొందించుకోవాలని మాత్రమే తీర్మానించడం గమనార్హం. స్వేచ్ఛాయుత వ్యాపారం, బహుళత్వవాదాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో ఎపెక్ నేతలు ఈ జాగ్రత్త తీసుకున్నట్టు తెలుస్తోంది. కృత్రిమ మేధ (ఏఐ), జనాభాపరంగా వస్తోన్న మార్పులవల్ల ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కోవడంలో

ముగిసిన రెండు రోజుల తర్వాత గ్యాంగ్జు నగరంలో ఎపెక్ నేతలు సంయుక్త ప్రకటన రూపంలో ఈ తీర్మానాన్ని విడుదల చేశారు. గ్యాంగ్జు నగరానికి సమీప బుసాన్‌లో గురువారం భేటీ అయిన అమెరికా, చైనా అధ్యక్షుల మధ్య సుంకాలపై సయోధ్య కుదిరిన నేపథ్యంలో ఎపెక్ సదస్సు జరిగింది. అయితే, స్వేచ్ఛాయుత వ్యాపారం, బహుళత్వవాదం సహకరించుకోవాలని కూడా సదస్సు తీర్మానించింది. వచ్చే ఏడాది ఎపెక్ సదస్సు చైనాలోని షెంజెన్‌లో జరగనుంది. 2026 నవంబరులో ఆసియా-పసిఫిక్ రిమ్ నేషన్స్ సదస్సుకు తమ దేశం ఆతిథ్యం ఇస్తుందని ముగింపు సభలో ప్రసంగిస్తూ చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ వెల్లడించడం తెలిసిందే.

# మెక్సికోలో దారుణం

## సూపర్ మార్కెట్‌లో భారీ పేలుడు.. 23మంది మృతి

మెక్సికోలోని ఓ సూపర్‌మార్కెట్‌లో భారీ పేలుడు చోటుచేసుకుంది. ఈ ఘటనలో 23మంది ప్రాణాలు కోల్పోయారు. 12మంది గాయపడ్డారు. శనివారం హెర్మోసిల్లోలోని వాల్డో సూపర్ మార్కెట్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతుల్లో చిన్నారులు కూడా ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర గవర్నర్ అల్ఫోన్సో దురాజో ఈ ఘటనను ధ్రువీకరించారు. పేలుడు సంభవించిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. పేలుడుకుగల స్పష్టమైన కారణం ఇంకా తెలియరాలేదు. ప్రమాద ఘటనపై అల్ఫోన్సో ఓ వీడియోలో మాట్లాడారు. ఇది చాలా బాధాకరమైన ఘటన అని.. ప్రియమైనవారిని కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు తాము అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షేన్బామ్ ఎక్స్ ద్వారా దీనిపై స్పందించారు. ఈ ప్రమాద ఘటన తనను కలచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. రాష్ట్ర గవర్నర్ అల్ఫోన్సోతో మాట్లాడినట్టు తెలిపారు. సహాయక చర్యల కోసం రెస్క్యూ సిబ్బందిని పంపించాలని అంతర్గత వ్యవహారాల కార్యదర్శి రోసా ఐసెలా రోడ్రిగ్‌ను ఆదేశించినట్టు తెలిపారు.



# పురాతన ఈజిప్ట్‌ను ప్రతిబింబించే మ్యూజియం



ప్రపంచంలోనే అతి పెద్ద మ్యూజియం ఈజిప్టులో ప్రారంభమైంది. కైరోలోని గాజా పిరమిడ్ల దగ్గర నిర్మించిన ఈ మ్యూజియం పూర్తవ్వడానికి దాదాపు రెండు దశాబ్దాలు పట్టింది. ఇందులో దాదాపు 50 వేల వరకు కళా ఖండాలు కొలువుదీరాయి. ఇవన్నీ ఈజిప్టు పురాతన నాగరికతను ప్రతిబింబించేవే. ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతా ఎల్ సిసీ దీన్ని ప్రారంభించారు. దీని నిర్మాణ వ్యయమే.. దాదాపు 8,320 కోట్లు. ఈ మ్యూజియం వైశాల్యం 24 వేల చదరపు మీటర్లు. ఇందులో 12 ప్రధాన గ్యాలరీలుంటాయి. రాజు టుటన్‌కమన్‌కు చెందిన కళాఖండాలే 5000 వరకూ ఉన్నాయి.

# కెన్యాలో ప్రకృతి ఘోరం!

## కొండ చరియలు విరిగిపడి 21మంది దుర్మరణం

కెన్యా ఆఫ్రికా దేశం కెన్యాలో విషాదం చోటు చేసుకుంది. కొండచరియలు విరిగిపడి 21 మంది చనిపోగా, 30 మందికి పైగా గల్లంతయ్యారు. దక్షిణ కెన్యా ప్రాంతంలోని మారాక్వెట్ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండడంతో కొండచరియలు విరిగిపడ్డాయని దేశ అంతర్గత వ్యవహారాల మంత్రి వెల్లడించారు. గల్లంతైన వారికోసం గాలింపు చర్యలు చేపట్టామని సదరు మంత్రి తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం అక్కడ వర్షాకాలం కావడంతో భారీ వర్షాలు కురుస్తున్నాయి.



# పేలుడు ఉద్దేశపూర్వకమే

## - హార్వర్డ్ మెడికల్ స్కూల్ ఘటనపై ఎఫ్‌బీఐ

అమెరికాలో హార్వర్డ్ మెడికల్ స్కూల్లో పేలుడు ఘటన తీవ్ర కలకలం రేపుతుంది. ఈ ఘటన ఉద్దేశపూర్వకంగా చేసిందేనని ఎఫ్‌బీఐ స్పష్టం చేసింది. ఈ పేలుడులో ఎవరూ గాయపడలేదని తెలిపింది. శనివారం తెల్లవారుజామున బోస్టన్‌లోని హార్వర్డ్ మెడికల్ స్కూల్ భవనంలో ఈ పేలుడు చోటుచేసుకుంది. ఫైర్ అలారం మోగడంతో విశ్వవిద్యాలయం పోలీసు అధికారులు వెంటనే స్పందించారు. అక్కడినుంచి తప్పించుకున్న ఇద్దరు దుండగుల సీసీ టీవీ దృశ్యాలను పోలీసులు విడుదల చేశారు. ఇది ఉద్దేశపూర్వకంగానే జరిగిందని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై ఎఫ్‌బీఐ దర్యాప్తు ప్రారంభించింది. నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. అనుమానితుల వివరాలను వెల్లడించలేదు. దేని కారణంగా పేలుడు సంభవించిందనేది కూడా చెప్పలేదు.

# మన అమ్మాయిలు.. జగజ్జేతలు!




- వరల్డ్‌కప్ ఫైనల్లో అదరగొట్టారు
- సౌతాఫ్రికాపై 52 పరుగులతో ఘన విజయం
- షెఫాలీవర్మ, దీప్తిశర్మ ఆల్‌రౌండ్ మెరుపులు

భారత మహిళల జట్టు క్రికెట్‌లో అద్భుతాన్ని ఆవిష్కరించింది. వన్డే వరల్డ్ కప్ టోర్నీలో విజేతగా నిలిచింది. ఆదివారం జరిగిన ఫైనల్‌లో అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో తిరుగులేని ఆధిపత్యం చూపించి సఫారీలపై టీమిండియా ఘన విజయం సాధించింది.

299 పరుగుల లక్ష్యఛేదనలో దక్షిణాఫ్రికా 246 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ లారా వాల్వార్డ్ సెంచరీ (101) చేసినప్పటికీ మిగతా బ్యాటర్లు విఫలం కావడంతో దక్షిణాఫ్రికా పరాజయం పాలయింది. భారత జట్టు విజయంలో షెఫాలీ వర్మ (87 పరుగులు, 2 వికెట్లు), దీప్తి శర్మ (58 పరుగులు, 5 వికెట్లు) కీలకపాత్ర పోషించారు.

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. ఓపెనర్ షెఫాలీ వర్మ (87: 78 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సలు) సెంచరీ చేసే ఛాన్స్ మిస్ చేసుకుంది. ఆల్రౌండర్ దీప్తి శర్మ (58: 58 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), స్మృతి మంధాన (45: 58 బంతుల్లో 8 ఫోర్లు) రాణించారు. చివర్లో రిచా ఘోష్ (34: 24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సలు) దూకుడుగా ఆడింది. జెమీమా రోడ్రిగ్స్ (24), హర్మన్ ప్రీత్ కౌర్ (20), అమన్ జ్యోత్ కౌర్ (12) తక్కువ స్కోరుకే పరిమితమయ్యారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో అయబొంగా ఖాకా 3, మాబా, క్లో ట్రయాన్, నడిన్ డి క్లెర్క్ ఒక్కో వికెట్ తీశారు.

ఓపెనర్లు మంధాన, షెఫాలీ ఆరంభం నుంచి నిలకడగా ఆడి భారత్‌కు శుభారంభం అందించారు. హాఫ్ సెంచరీ ముంగిట స్మృతి ఔటైంది. దీంతో తొలి వికెట్‌కు 104 పరుగులు భాగస్వామ్యానికి తెరపడింది. అదే ఓవర్లో షెఫాలీ అర్ధ సెంచరీ (49 బంతుల్లో) సాధించింది. తరువాత జెమీమా రోడ్రిగ్స్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించింది. సెంచరీ దిశగా సాగుతున్న షెఫాలీని అయబొంగా అవుట్ చేసింది. కాసేపటికే జెమీమా కూడా పెవిలియన్ చేరింది. ఈ దశలో దీప్తి, హర్మన్ ప్రీత్ కౌర్ నాలుగో వికెట్‌కు 52 పరుగుల భాగస్వామ్యం




అందించిన అనంతరం మ్లాబా బౌలింగ్లో కౌర్ క్లీన్‌బౌల్డ్ ఆయింది. అమన్ జ్యోత్‌ను డి క్లెర్క్ ఔట్ చేసింది. దూకుడుగా ఆడిన రిచా ఘోష్.. అయబొంగా వేసిన 49 ఓవర్లో ఔట్ కాగా.. ఇన్నింగ్స్ ఆఖరి బంతికి దీప్తి రనౌటైంది.

భారత్ చేసిన 298 పరుగులు.. మహిళల ప్రపంచ కప్ ఫైనల్స్‌లో రెండో అత్యధిక స్కోరు. అంతకుముందు 2022లో ఇంగ్లాండ్‌పై ఆస్ట్రేలియా 356/5 చేసింది.

## ఉత్కంఠ పోరులో భారత్-ఏ గెలుపు

### - దక్షిణాఫ్రికా-ఏ తో తొలి అనధికార టెస్ట్



దక్షిణాఫ్రికా-ఏతో ఉత్కంఠ భరితంగా జరిగిన మొదటి అనధికారిక టెస్టులో భారత్-ఏ జట్టు విజయం సాధించింది. 275 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ఆడిన భారత్ 7వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కెప్టెన్ రిషబ్ పంత్ ఐదో స్థానంలో వచ్చి 113 బంతుల్లో 11ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 90 పరుగులు సాధించాడు. అయితే, పంత్ అవుటైన తర్వాత.. ఆ వెంటనే ఆయుశ్ బదోని (34) కూడా అవుట్ కావడంతో భారత్ కష్టాల్లో కూరుకుపోయినట్టు కనిపించింది. అయితే టెయిలెండర్లు అన్షుల్ కాంబోజ్ (37 నాటౌట్), మానవ్ సుతార్ (20 నాటౌట్) యాభైకి పరుగుల భాగస్వామ్యంతో రాణించి జట్టును గట్టెక్కించారు. వీరిద్దరి అద్భుత ప్రదర్శన కారణంగా.. అనధికారిక తొలి టెస్టులో భారత్.. సౌతాఫ్రికాను మూడు వికెట్ల తేడాతో చిత్తు చేసింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో టియాన్ వాన్ 3, మొరెకి 2 వికెట్లు తీశారు. ఒకులె, లూథో చెరో వికెట్ పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 309, భారత్ 234 పరుగులు చేశాయి. రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 199 పరుగులు చేసింది.

## కరుణ్ నాయర్ డబుల్ సెంచరీ



రంజీ ట్రోఫీ తాజా సీజన్‌లో కర్ణాటక ఆటగాడు కరుణ్ నాయర్ సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. తొలి మ్యాచ్‌లో సౌరాష్ట్రపై హాఫ్ సెంచరీ (73), రెండో మ్యాచ్‌లో గోవాపై భారీ సెంచరీ (174 నాటౌట్) చేసిన అతడు.. తాజాగా కేరళతో జరుగుతున్న మ్యాచ్‌లో ఏకంగా డబుల్ సెంచరీతో (233) చెలరేగాడు. ఇదే ఇన్నింగ్స్ లో మరో కర్ణాటక ఆటగాడు స్మరణ్ రవిచంద్రన్ (171 నాటౌట్) కూడా డబుల్ సెంచరీ (220) సాధించాడు. 586/5 పరుగుల స్కోరు వద్ద కర్ణాటక తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేయగా.. బ్యాటింగ్‌కు దిగిన కేరళ 21 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.

## వాషింగ్టన్ విజృంభణ

### మూడో టీ 20లో ఆసీస్‌పై భారత్ ఘన విజయం




ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టీ20లో టీమ్ ఇండియా 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని టీమ్ ఇండియా 18.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 188 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో వాషింగ్టన్ సుందర్ (49 నాటౌట్, 23 బంతుల్లో, 3 ఫోర్లు, 4 సిక్స్ లు) ధనాధన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. తిలక్ వర్మ (29: 26 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్స్), అభిషేక్ శర్మ (25: 16 బంతుల్లో, 2 ఫోర్లు, 2 సిక్సులు), సూర్యకుమార్ యాదవ్ (24: 11 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సులు) చెప్పుకోదగ్గ పరుగులు చేశారు. ఈ విజయంతో అయిదు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-1తో సమంగా నిలిచింది.

టీమ్ ఇండియా తన బ్యాటింగును దూకుడుగా ప్రారంభించింది. ముఖ్యంగా అభిషేక్ శర్మ మొదటి రెండు ఓవర్లలో రెండు సిక్సులు, రెండు ఫోర్లతో విరుచుకుపడ్డాడు. అయితే దురదృష్టవశాత్తు అభిషేక్.. నాథన్ ఎల్లిస్ బౌలింగ్‌లో (3.3) వికెట్ కీపర్ ఇంగ్లిస్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆ తర్వాత కాసేపటికే ఎల్లిస్ బౌలింగ్లోనే (5.3) శుభ్‌మన్ గిల్ (15) ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. రెండో మ్యాచ్లో విఫలమైన గిల్.. మూడో మ్యాచ్‌లోనూ పెద్దగా పరుగులు చేయలేకపోయాడు. మంచి టచ్‌లో కనిపించిన సూర్యకుమార్ యాదవ్.. స్థాయినిస్ బౌలింగ్‌లో (7.3) నాథన్ ఎల్లిస్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. మంచి అరంభాన్ని పెద్ద స్కోర్‌గా మలచలేకపోయాడు. జేవియర్ బార్ట్లెట్ బౌలింగ్‌లో జోష్ ఇంగ్లిస్‌కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. అక్షర్ పటేల్ (17) సైతం తక్కువ స్కోర్‌కే వెనుదిరిగాడు. హాఫ్ సెంచరీకి పరుగు దూరంలో ఆగిపోయిన వాషింగ్టన్ సుందర్ చివరి వరకు క్రీజులో పాతుకుపోయి, టీమ్ ఇండియాకు విజయాన్ని అందించాడు. జితేశ్ శర్మ (22 నాటౌట్) టీమ్ ఇండియా విజయంలో తన వంతు పాత్రపోషించాడు. ఆసీస్ బౌలర్లలో నాథన్ ఎల్లిస్ 3, జేవియర్ బార్ట్ లెట్, మార్కస్ స్టాయినిస్ చెరో వికెట్ తీసుకున్నారు.

ఆసీస్ బ్యాటింగ్ విషయానికొస్తే.. టాప్-3 బ్యాటర్లు ట్రావిస్ హెడ్ (6), మిచెల్ మార్ష్ (11), జోష్ ఇంగ్లిస్ (1) త్వరగా పెవిలియన్ చేరగా.. టిమ్ డేవిడ్ (74, 38 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సులు), మార్కస్ స్టాయినిస్ (64, 39 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సులు) కీలక ఇన్నింగ్సులు ఆడారు. మాథ్యూ షార్ట్ (26 నాటౌట్) పరుగులు చేశాడు. భారత్ బౌలర్లలో అర్షదీప్ సింగ్ 3 వికెట్లు పడగొట్టగా.. వరుణ్ చక్రవర్తి 2, శివమ్ దూబె ఒక వికెట్ తీశారు. మొత్తంగా రెండో టీ 20లో ఘోర ఓటమికి ఈ మ్యాచ్ గెలుపుతో భారత్ ప్రతీకారం తీర్చుకుంది.

## స్మృతి మంధాన మరో రికార్డు



టీమిండియా స్టార్ మహిళా బ్యాటర్ స్మృతి మంధాన మరో రికార్డు నెలకొల్పింది. ఓ వరల్డ్ కప్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా చరిత్ర సృష్టించింది.

మహిళల వన్డే వరల్డ్ కప్-2025లో భాగంగా సౌతాఫ్రికాతో ఆదివారం జరిగిన ఫైనల్లో మంధాన ఈ ఘనత సాధించింది. గతంలో ఈ రికార్డు మిథాలీ రాజ్ పేరిట ఉండేది. మిథాలీ 2017 ఎడిషన్లో 409 పరుగులు చేయగా.. మంధన 418 పరుగులతో ఆమెను అధిగమించింది. ఈ మ్యాచ్‌లో మంధాన 45 పరుగులు చేసి అవుటయింది.

## అంతర్జాతీయ టీ20లకు కేన్ విలియమ్సన్ గుడ్ బై



న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్.. అంతర్జాతీయ టీ20లకు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. అయితే టెస్టులు, వన్డేల్లో కొనసాగనున్నట్లు స్పష్టం చేశాడు. టీ20 ప్రపంచ కప్‌నకు కొన్ని నెలల ముందు కేన్ ఈ ప్రకటన చేయడంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

టీ20 ఫార్మాట్‌లో న్యూజిలాండ్ తరఫున అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా కేన్ విలియమ్సన్ నిలిచాడు. అంతర్జాతీయంగా 93 టీ20లు ఆడిన కేన్ 2,575 పరుగులు చేశాడు. ఇందులో 18 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతడి అత్యుత్తమ వ్యక్తిగత స్కోరు 95. కేన్ విలియమ్సన్ 2011లో జింబాబ్వేపై టీ20ల్లోకి అరంగేట్రం చేయగా.. చివరి మ్యాచ్‌ను 2024లో ఇంగ్లాండ్‌పై ఆడాడు. 75 మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించాడు.

# అలా మొదలైందట



నటుడు అల్లు శిరీష్ త్వరలో ఇంటివాడు కాబోతున్న సంగతి తెలిసిందే. నాయనికతో నిశ్చితార్థం ఈనెల 31న జరిగింది. చిరంజీవి, రామ్‌చరణ్, సాయి దుర్గాతేజ్ తదితరులు సందడి చేశారు. ఈ వేడుక ఫొటోలు నెట్టింట వైరల్ అయ్యాయి. తన లవ్ స్టోరీ ఎలా మొదలైందో శిరీష్ తాజాగా తెలిపారు. తనకు కాబోయే భార్య.. నటుడు నితిన్ సతీమణి షాలిని స్నేహితురాలని చెప్పారు. వరుణ్ తేజ్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ శిరీష్ తన ప్రేమ ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నారు. "వరుణ్– లావణ్యల పెళ్లి సమయం (2023 అక్టోబరు)లో నితిన్, షాలిని వారికి ఓ పార్టీ ఇచ్చారు. ఆ సెలబ్రేషన్సుకు షాలిని బెస్ట్ ఫ్రెండ్ నయనిక హాజరైంది. తొలిసారి నయనికను అప్పుడే చూశా. తర్వాత ప్రేమించుకున్నాం. నిశ్చితార్థం చేసుకున్నాం. మా పరిచయం ఎలా మొదలైందంటూ ఏదోక రోజు మా పిల్లలు అడిగితే ఇదే చెబుతా. నన్ను తమ సర్కిల్లో చేర్చుకున్న నయనిక స్నేహితులందరికీ థాంక్స్" అని పేర్కొన్నారు.

# వెంకన్న సన్నిధిలో రోహిత్



సినీ నటుడు నారా రోహిత్ సతీమణి శిరీష (సిరి)తో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆదివారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి నారా రోహిత్ దంపతులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. అంతకుముందు టిటిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వారికి పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. నటి శిరీషను నారా రోహిత్ అక్టోబర్ 30న వివాహమాడిన విషయం తెలిసిందే.

# ఫేక్‌ను ప్రచారం చేయకండి



సోషల్ మీడియాలో తనపై వస్తున్న వార్తలన్నీ నిరాధార, అసత్యమైనవని దర్శకుడు ప్రశాంత్ వర్మ ఖండించారు. వ్యక్తిగతంగా తనని టార్గెట్ చేసుకుని ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారంటూ ప్రకటన విడుదల చేశారు. 'హను–మాన్' తర్వాత తమకు 'అధీర', 'మహాకాళీ', 'జై హనుమాన్', 'బ్రహ్మరాక్షస' చేస్తానంటూ ప్రశాంత్ వర్మ రూ.10.34 కోట్లు అడ్వాన్స్ తీసుకుని చెయ్యడం లేదని ఛాంబర్‌లో నిరంజన్‌రెడ్డి ఫిర్యాదు చేశారంటూ వార్తలు వచ్చాయి. ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్ ఫిర్యాదు చేసినట్టు సామాజిక మాధ్యమాల వేదికగా జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో తాను ఈ విధంగా స్పందించాల్సి వస్తోందని ప్రశాంత్ వర్మ అన్నారు. "ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ఫిర్యాదు చేసినట్టు మీడియా పోర్టల్స్, సోషల్మీడియా వేదికగా ప్రచారమవుతున్న విషయం నా దృష్టికి వచ్చింది. ఈ ప్రచారానికి సంబంధించి కొంతవరకూ స్పష్టత ఇవ్వాలనుకుంటున్నా. ఇలాంటి బాధ్యతారాహిత్యమైన, ధ్రువీకరించుకోని వార్తలను ఖండిస్తున్నా, నాకు, ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్‌కు మధ్యవున్న వివాదం ప్రస్తుతం పెండింగ్‌లో ఉంది. అంతేకాదు, తెలుగు ఫిల్మ్ చాంబర్, తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ పరిశీలనలోనూ ఉంది. చిత్ర పరిశ్రమకు చెందిన వ్యవస్థల వద్దకు వెళ్లిన తర్వాత పూర్తిగా విచారణ జరిపి, నిర్ణయం తీసుకుంటాయి. అప్పటివరకూ మీడియా దీనిపై వివాదాలు సృష్టించవద్దు. నాపై వచ్చిన ఆరోపణలన్నీ పూర్తిగా నిరాధారం, అసత్యమైనవి. మీడియా, డిజిటల్ ఫ్లాట్‌ఫాం, సోషల్మీడియా ఛానల్స్‌కు నా విజ్ఞప్తి ఒక్కటే.. అసంపూర్ణమైన వార్తలను ప్రచురించవద్దు. ఇందుకు సంబంధించిన తదుపరి వివరాలు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ద్వారా మీకు అందుబాటులోకి వస్తాయి" అని ప్రశాంత్ వర్మ పేర్కొన్నారు.

# థ్రిల్ ప్రాప్తిరస్తు..



ప్రియదర్శి, ఆనంది జోడీగా నటిస్తున్న చిత్రం 'ప్రేమంటే. థ్రిల్ ప్రాప్తిరస్తు ఉపశీర్షిక. కొత్త దర్శకుడు నవనీత్ శ్రీరామ్ తెరకెక్కిస్తున్న సినిమా ఈనెల 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా టీజర్‌ని చిత్ర బృందం ఆదివారం విడుదల చేసింది. లవ్, కామెడీ, థ్రిల్లింగ్ అంశాతో సినిమా రూపొందుతున్నట్టు టీజర్ చూస్తే అర్థమవుతోంది.

# 'కింగ్'గా షారుక్




బాలీవుడ్ బాద్షా షారుక్ ఖాన్ హీరోగా వరుస హిట్ల తర్వాత దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ ప్రాజెక్ట్‌కు 'కింగ్' టైటిల్ ఫిక్స్ చేశారు. ఆయన పుట్టినరోజు కానుకగా మేకర్స్ ఓ వైల్డ్ యాక్షన్ గ్లింప్స్ విడుదల చేస్తూ.. మూవీ టైటిల్‌ను అనౌన్స్ చేశారు. అయితే ఇందులో ప్రెజెంట్ చేసిన సరికొత్త షారుక్ కోసమే సోషల్ మీడియా అంతా హాట్ టాపిక్‌గా నడుస్తోంది. షారుక్ లుక్‌గాని తన యాక్షన్ పార్ట్‌కానీ సిద్ధార్థ్ ఆనంద్ యూనిక్‌గా ప్రెజెంట్ చేయడంతో ఇదే మంచి చర్చగా మారింది. అయితే ఇందులో షారుక్ మొత్తం ఇదే లుక్‌లో ఉంటాడా? లేక జవాన్ తరహాలో డ్యూయల్ షేడ్స్ ఉంటాయా? అనేది వేచి చూడాల్సిందే. ఇక ఈ సినిమాని వచ్చే ఏడాది రిలీజ్‌కి మేకర్స్ కన్ఫర్మ్ చేశారు. 2026లో రిలీజ్ కానుంది. షారుక్ సిద్ధార్థ్ కాంబినేషన్‌లో గతంలో వచ్చిన 'పఠాన్' సూపర్హిట్ అయిన సంగతి తెలిసిందే.

# దేవర-2లో ప్రియాంక?



ఎన్టీఆర్ హీరోగా వచ్చిన 'దేవర' ఫ్యాన్స్‌ని అలరించింది. అటు ఓటీటీలోనూ అద్భుతంగా నడుస్తోంది. ఈ నేపథ్యంలో సీక్వెల్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దేవర పార్ట్–2' డిసెంబర్‌లో షూట్ స్టార్ట్ కాబోతున్న సంగతి తెలిసిందే. సినిమాపై రోజుకొక రూమర్ వినిపిస్తోంది. ఈక్రమంలోనే సినిమాలో మరో స్టార్ హీరోయిన్ నటించబోతుందని టాక్ నడుస్తోంది. ఆ హీరోయిన్ ప్రియాంక చోప్రా అని రూమర్. మరి ఈ రూమర్‌లో ఎంత వాస్తవముందో అధికారిక ప్రకటన వస్తేగానీ తెలీదు. అయితే –కొరటాల శివ మాత్రం 'దేవర పార్ట్–2' కథలో చాలా మార్పులు చేశారట. ఇందులో భాగంగానే ప్రియాంక చోప్రా పాత్రను క్రియేట్ చేశారని గట్టిగా వినిపిస్తోంది. కాగా ఈ మూవీ పార్ట్ 1లో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటించారు. సైఫ్ అలీ ఖాన్ విలన్ పాత్ర పోషించారు.

అనిరుధ్ మ్యూజిక్ అందించారు. చిత్రంలో శ్రీకాంత్, ప్రకాష్‌రాజ్, అజయ్, మురళీ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటించారు. మొత్తానికి సీక్వెల్‌పై భారీ అంచనాలున్నాయి. మరి ఆ అంచనాలను సీక్వెల్ ఏ రేంజ్‌లో నిలబెట్టుకుంటుందో చూడాలి.

# రాజమౌళి సెన్సేషనల్ ప్లాన్?



ప్రస్తుతం యావత్తు భారతదేశం మాత్రమే కాదు.. యావత్ ప్రపంచం –వీరిద్దరి కాంబోలో రానున్న ట్రీట్ కోసం ఎదురు చూస్తుంది. ఆ ఇద్దరే –ఎస్ఎస్ రాజమౌళి, మహేష్‌బాబు. సినిమా చాలా జాప్యమవుతుందని ఫీలవుతున్న ఫ్యాన్స్‌కి –ఫస్ట్ బాల్‌నే సిక్సర్ కొట్టి చూపించడానికి రాజమౌళి మైండ్‌బ్లాక్ ప్లాన్‌లు వేస్తున్నాడట. నవంబర్‌లో గ్రాండ్ ఈవెంట్ ఉంటుందని అందరికీ తెలిసిందే. అయితే ఈ ఈవెంట్‌ని ఏకంగా లక్షమంది జన సందోహం నడుమ అత్యంత ఘనంగా నిర్వహించనున్నారన్న కథనాలు వినిపిస్తున్నాయి. అంతమంది సమక్షంలో రాజమౌళి సినిమా తాలూకా మొదటి ప్రమోషనల్ కంటెంట్‌ని అనౌన్స్ చేయనున్నారట. దీంతో ఈ భారీ ఈవెంట్‌పైనే అందరి కళ్లుపడ్డాయి. గ్లోబ్ ట్రాటర్ మేనియా ఎలా ఉంటుందో? ఆ రోజు ఎప్పుడొస్తుందోనని అంతా ఎదురు చూస్తున్నారు.

## ట్రైలర్ వర్క్‌లో
# 'ఆంధ్ర కింగ్ తాలూకా'



ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా'. ఈ సినిమాను దర్శకుడు పి మహేష్‌బాబు డైరెక్ట్ చేస్తుండగా అందాల భామ భాగ్యశ్రీ బొర్సె హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ చిత్రం నవంబర్ 28న విడుదల కానుంది. సినిమా షూటింగ్ పూర్తయిన నేపథ్యంలో.. టీమ్ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్‌ను శరవేగంగా పూర్తి చేసే పనిలో ఉంది. అయితే, ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను రెడీ టీం చేస్తునట్టు తెలుస్తోంది. ఈ ట్రైలర్.. గ్రాండ్ విజువల్స్‌తోపాటు రామ్ క్యారెక్టర్ ఎలివేషన్ అండ్ లవ్ స్టోరీ తాలూకు సాలిడ్ బిజీఎమ్ కూడా ట్రైలర్‌లో హైలైట్‌గా ఉంటాయని చిత్రబృందం చెబుతోంది. ముఖ్యంగా ట్రైలర్‌లో రామ్ –భాగ్యశ్రీ బొర్సె మధ్య కెమిస్ట్రీ అండ్ ఎమోషన్ ఆకట్టుకుంటుందట. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, వీటీవీ గణేష్ మరియు ఇతరులు కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రంలో ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇక సినిమాకు వివేక్–మెర్విన్ ద్వయం సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.